# నల్లమోతువారి పాలెం గ్రామ సభలో తాండ్ర సాంబశివరావు



**బాపట్ల-నవభూమి :** పని పథకాన్ని గ్రామస్తులు అందరూ సద్వినియోగం చేసుకుంటూ గ్రామాభివృద్ధికి సహకరించాలి. ఎంపీటీసీ, రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పై కర్లపాలెం మండలం నల్లమోతు వారి పాలెం గ్రామంలో జరిగిన గ్రామ సభలో పాల్గొని ప్రసంగిస్తున్న ఎంపీటీసీ సభ్యులు , రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు. గ్రామ సభలో ఎంపీటీసీ తాండ్ర మాట్లాడుతూ, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలి అని పిలుపునిచ్చారు. పనిదినాలు ఎక్కువగా నమోదు చేసుకోవటం వలన ప్రజలకు మేలు జరగటమే కాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా గ్రామానికి అభివృద్ధి కొరకు నిధులు కూడా మంజూరు కాబడతాయి అని తెలియ జేశారు. పని పథకానికి అర్హులైన వారు వెంటనే జాబ్ కార్డుల కొరకు అప్లై చేసుకోవాలి అని సూచించారు. వార్షిక సామాజిక తనిఖీలలో భాగంగా పటిష్ఠమైన ఆడిట్ నిర్వహించి, లోటు పాట్లను సరిదిద్దుకునే విధంగా గ్రామస్తులకు అధికారులకు తెలియ జేసిన ఆడిట్ అధికారి సుదర్శన్ కు ధన్యవాదాలు తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పై గ్రామస్తులను చైతన్య పరుస్తున్న జిల్లా స్థాయి అధికారి మహేష్ , మండల స్థాయి అధికారి శివయ్యలను ఎంపీటీసీ సభ్యులు , రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశి వరావు అభినం దించారు. గ్రామ సభలో సెక్రెటరీ పి వేంకటేశ్వర రావు, టీడీపీ యూనిట్ ఇన్చార్జి మాడా శ్రీనివాసరావు, టీడీపీ గ్రామ పార్టీ ఇంచార్జ్ మునిపల్లె చిన్న, జనసేన ఇన్చార్జి గరిగంటి శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు తాండ్ర శ్రీనివాసరావు, సాయన రాంబాబు, గ్రామస్తులు , సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరోగ్యంపట్ల అందరూ జాగ్రత్తగా ఉండాలి


### యోగా మనిషిని ఆరోగ్యంగా చేస్తుంది



**దెందులూరు జూన్ 14 నవభూమి :**ప్రతి ఒక్కరూ యోగాసనాలు చేయడం వలన ఆరోగ్యంగా ఉంటారని టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా నాయకులు గాలి ప్రసాద్ బాబు అన్నారు.ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం మండవల్లి మండలం నుచ్చు మల్లి గ్రామంలో హెల్త్ డిపార్ట్మెంట్ మెడికల్ క్యాంప్ మరియు యోగ చేయటం జరిగినది డాక్టర్ సుమ , ఏ ఎం నర్స్ ప్రమీల మేరీ దివ్య మరియు సచివాలయం సిబ్బంది గ్రామస్తులు అతి భారీ సంఖ్యలో పాల్గొన్నారు ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వము వచ్చిన తర్వాత ప్రజలకు అతి చేరవలో వైద్యము విద్య, తల్లికి వందనము సంక్షేమ పథకాలు ప్రజలు ఆనందముతో తల్లిదండ్రులు విద్యార్థులు ఆనందం వ్యక్తు చేస్తున్నారని అన్నారు .జాతీయ ఎస్సీ నాయకులు తెలుగుదేశం పార్టీ నాయకులు గాలి ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో వైద్య శిబిరం జరిగినది,

## దోసపాడు గ్రామంలో వికసిత భారత్ కార్యక్రమం

### కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు విక్రమ్ కిషోర్ దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ గుమ్మడి చైతన్య కృష్ణ





**దెందులూరు జూన్ 14 నవభూమి :**అన్ని రకాల ప్రజల అభివృద్ధి సంక్షేమం భారతీయ జనతా పార్టీ లక్ష్యమని కేంద్ర ప్రభుత్వంలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తోనే అన్ని రకాల ప్రజలకు న్యాయం జరగడంతో పాటుగా సంక్షేమ పథకాలు అందుతున్నాయాని ఏలూరు భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు చౌటుపల్లి విక్రమ్ కిషోర్, దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ కన్వీనర్ గుమ్మడి వెంకట చైతన్యకృష్ణ, దెందులూరు మండల భాజపా అధ్యక్షురాలు చీకటి లక్ష్మీ ప్రసన్న అన్నారు. శనివారం దెందులూరు మండలం దోసపాడు గ్రామంలో నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో 11 సంవత్సరం పూర్తయిన వికసిత భారత్ అమృతకాలం అనే కార్యక్రమంలో భాగంగా భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామ సభలో వారు మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి వంద రోజులు జాతీయ ఉపాధి పథకం ద్వారా పని కల్పించడంతోపాటు అనేక సంక్షేమ కార్యక్రమాలు గృహాలు ఇల్లు అందించిన ఘనత కేంద్రంలో నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వంలో జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మండూరి బుజ్జి గోపాల్, ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు పింగులు నాగ రామ్మోహన్రావు, దోసపాడు నాయకులు నేతలు ఏసోబు, భార్యాభ నాయకులు చౌదరి, తోట ఆంజనేయులు, చీకటి ప్రభు చౌదరి పలువురు నాయకులు ఉన్నారు. అనంతరం సచివాలయ ఆవరణలో దెందులూరు అసెంబ్లీ భారతీయ జనతా పార్టీ కన్వీనర్ గుమ్మడి వెంకట చైతన్య కృష్ణ మండల పార్టీ అధ్యక్షురాలు చీకటి లక్ష్మీప్రసన్న భాజపా నాయకులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రముఖ వ్యాపారవేత్త టీడీపీ నాయకులు దోనేపూడి రాంబాబుకు పలువురు పరామర్శ



**దెందులూరు జూన్ 14 నవభూమి :**తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత ప్రముఖ పారిశ్రామికవేత్త, పోతునూరు గ్రామ ప్రముఖులు దోనేపూడి రాంబాబును పలువురు వైద్య, రాజకీయ, వ్యాపార, విద్యాసంస్థల పలు రంగాలకు చెందిన ప్రముఖులు పరామర్శించారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు స్వర్గీయ పూర్వపు పోతునూరు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దోనేపూడి శివరామకృష్ణయ్య సతీమణి దోనేపూడి రామశేషులు ఇటీవల స్వర్గస్తులయ్యారు. ఈ నేపథ్యంలో వీరి కుమారుడు ప్రముఖ పారిశ్రామికవేత్త తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత దోనేపూడి రాంబాబును పలువురు విద్యా ,వైద్య ,రాజకీయ, వ్యాపార రంగాలకు చెందిన ప్రముఖులు రాంబాబును వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. స్వర్గీయ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దోనేపూడి శివరామకృష్ణయ్య స్వర్గీయ శ్రీమతి రామశేషులు చిత్రపటాలకు పలువురు పూలమాలు వేసి నివాళు లర్పించారు. వారు తెలుగుదేశం పార్టీకి చేసిన సేవలను కొనియాడారు. సోమవారం పోతునూరు గ్రామంలో స్వర్గీయ దోనేపూడి రామశేషులు సంతాప సభ (పెద్ద కార్యం) నిర్వహించడం జరుగుతుందని వారి కుమారులు ప్రముఖ పారిశ్రామికవేత్త దోనేపూడి రాంబాబు తెలిపారు.

# ప్రతి ఒక్కరికీ ఆరోగ్య ప్రదాయిని యోగా

◆ ఇష్టంతో అలవాటు చేసుకుంటే ఒత్తిడులు అధిగమించవచ్చు.గుండుగోల పంచాయతీ కార్యదర్శి బికేఎల్ తనుజా పిలుపు





**దెందులూరు జూన్ 14 నవభూమి :**బిజీ. కానీ ఒక సామాన్యురాలు మాదిరిగా అందరిలో కలిసిపోతారు. ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాల్లోనే కాదు.. స్వయంగా కూడా ఆమెకు ప్రతి రోజూ యోగా చేయడం అలవాటు."యోగా.. ఏదో మొక్కుబడిగా చేయకండి. ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే ఇష్టంతో చేయండి. నిత్యం ఎన్నో ఒత్తిడుల మధ్య జీవిస్తుంటాం. వాటిని అధిగమించాలంటే యోగా తప్పనిసరి" అంటూ భీమడోలు, గుండుగోలను పంచాయతీ కార్యదర్శి బి కే ఎల్ తనూజా పిలుపునిచ్చారు.పిలుపునివ్వడమే కాదు.. స్వయంగా ఆమె యోగా చేస్తున్నారు. పంచాయతీ కార్యదర్శి గ రెండు గ్రామాల్లోనూ తెల్లవారుజాము నుండే పారిశుద్ధ్య పరిరక్షణ త్రాగునీటి సరఫరా గ్రామాల్లో సమస్యల పరిష్కరిస్తూ ఎంతో బిజీగా వున్న.. మరెన్నో పనులు.. కానీ యోగా చేయడం మాత్రం మానరు. ఆమె చేస్తూ ఇతరులు కూడా యోగా చేసేలా మార్గదర్శకులుగా నిలుస్తున్నారు.ప్రభుత్వ ఆదేశాలతో యోగాంధ్ర 2025 కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం గుండుగొలను గ్రామ సచివాలయం వద్దసన్నద్ధక సామూహిక యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుండుగొలను పంచాయతీ ఉద్యోగులు, ఆశ వర్కర్లు ఆరోగ్య కార్యకర్తలు, అంగన్వాడి టీచర్లు మహిళా పోలీస్ వెల్ఫేర్ అసిస్టెంట్లు పలు శాఖల అధికారులు యోగాసనాలతో కలిసి పంచాయతీ కార్యదర్శి యోగా కార్యక్రమాన్ని యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా తనుజా మాట్లాడుతూ ప్రతి రోజు యోగా చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని పేర్కొన్నారు. జూన్ 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవం నాటికి రాష్ట్ర ప్రజలందరికీ యోగా ప్రాముఖ్యతను తెలియజెప్పి, యోగాను వారి జీవనశైలిలో భాగస్వామ్యం చేసే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం నెల రోజుల పాటు యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు.ఇందులో భాగంగా శనివారం సచివాలయాల పరిధిలో సన్నద్ధక సామూహిక యోగా కార్యక్రమం (యోగ డెమో) నిర్వహించడం జరిగిందన్నారు.జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని, యోగా ప్రాముఖ్యతను తెలుసుకొని యోగ సాధన చేయటం ప్రారంభించానని, దానిని క్రమం తప్పకుండా కొనసాగిస్తూ శారీరక, మానసిక ఆరోగ్యం పెంపొందించుకున్నానన్నారు. ప్రతిరోజు యోగా చేయడం ద్వారా శరీరంలో ఎన్నో మార్పులు రావడం గమనించి వచ్చాని, శరీర బరువు అదుపులో ఉంటాయన్నారు. అందరూ యోగ చేసి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని పంచాయతీ కార్యదర్శి తనుజా పిలుపునిచ్చారు.

### దేశంలో తొలిసారిగా మహిళా సంఘాల సభ్యులకు

# ర్యాపిడో ఈ-బైక్‌లు

◆ మెప్మా ఆధ్వర్యంలో బైక్‌లను అందజేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి ◆ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, ఇతర అధికారులు ◆ మహిళలు స్వయం ఉపాధి సాధించే దిశగా ఇది వినూత్న కార్యక్రమం..ఎమ్మెల్యే దగ్గుపాటి





**అనంతపురం జూన్ 14 నవభూమి :** దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మహిళలు స్వయం ఉపాధి సాధించే విధంగా ప్రభుత్వం ర్యాపిడో ఈ-బైక్ లు అందించే కార్యక్రమాన్ని ప్రారంభించింది. మహిళా సంఘాల సభ్యులకు మెప్మా ఆధ్వర్యంలో రాపిడో ఈ-బైక్ లు పంపిణీని ఇవాళ అనంతపురం నగరంలో ప్రారంభించారు. నగరంలోని పోలీస్ పరేడ్ మైదానంలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఈ బైక్ లను ప్రారంభించారు. అనంతపురం నగరానికి మొత్తం 250 రాపిడో ఈ బైక్ లు మంజూరు కాగా.. ఇందులో మొదటి విడతగా 20 బైక్ లను మహిళా సంఘాల సభ్యులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల స్వయం ఉపాధి సాధించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనేక కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఇందులో భాగంగా మెప్మా ఆధ్వర్యంలో దేశంలోనే తొలిసారిగా రాపిడో ఈ బైక్ లను అందజేసినట్లు తెలిపారు. ఒక్కో బైక్ ఖరీదు లక్ష 23వేలు కాగా.. డౌన్ పేమెంట్ కింద 18వేలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. నెలకు 15 నుంచి 18 వేల వరకు ఉపాధి పొందే విధంగా దీనిని రూపొందించారన్నారు. ఇప్పటికే తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా... అందరికీ 15వేలు రూపాయలు ఆర్థిక సాయం చేసిందన్నారు. ప్రతి ఒక్కరు దీనిపై సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. గతంలో ఇంట్లో ఇంతమంది పిల్లలు ఉన్నా అందరికీ అమ్మబడి ఇస్తామని చెప్పి మోసం చేశారన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ 15వేల రూపాయలు ఆర్థిక సాయం అందిస్తోందన్నారు. ఇందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, మంత్రి నారా లోకేష్ కు అర్బన్ నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.మరోవైపు జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం నగరాల్లో మహిళా రైడర్ల సేవల్ని ప్రారంభించాలని నిర్ణయించినట్టు తెలిపారు. ఇందులో భాగంగా ర్యాపిడో సంస్థతో ఒప్పందం చేసుకుందన్నారు. స్వయం సహాయక సంఘంలోని సభ్యులకు ఈ ర్యాపిడీ-ఈ బైక్ లు అందజేస్తుందన్నారు. స్వయం సహాయక సంఘ సభ్యులు వారి కుటుంబ సభ్యుల స్థిరమైన జీవనోపాధిని ప్రోత్సహించడానికి స్వయం సహాయక సంఘ సభ్యులకు సాధికారత కల్పించడానికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. బ్యాంక్ నుండి రుణాలు మంజూరు చేస్తుందన్నారు. కేవలం వెయ్యి రూపాయలు మాత్రమే నెలవారి ఈఎంఐలు ఉంటాయన్నారు. మూడు నెలల కాలానికి నెలకి వేయి రూపాయిల ప్రకారం రాపిడో ప్లాట్ ఫామ్ ఛార్జీలను మాఫీ చేస్తారన్నారు. ఇందులోఎలక్ట్రిక్ ద్విచక్ర చక్రాల వాహనల వలన నామమాత్రపు నిర్వహణ ఛార్జీలు, ఇంధన ఖర్చు ఉండదని.. అలాగే పర్యావరణానికి అనుకూలంగా ఉంటుందన్నారు. దీనిని స్వయం సహాయక సంఘాల సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ సూచించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం నగరపాలక సంస్థ మున్సిపల్ కమిషనర్ బాలస్వామి, మెప్మా పీడీ విశ్వ జ్యోతి, డిఆర్డిఏ పిడి శైలజ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల రాష్ట్ర స్థాయి యోగా గ్రాండ్ సక్సెస్

◆ పోలీస్ పరేడ్ మైదానంలో 2300మందితో యోగా కార్యక్రమం ◆ దివ్యాంగుల ఆరోగ్యానికి ఇది చక్కటి కార్యక్రమన్న జిల్లా కలెక్టర్





**అనంతపురం జూన్ 14 నవభూమి :** అనంతపురం నగరంలో దివ్యాంగులతో నిర్వహించిన రాష్ట్రస్థాయి యోగా కార్యక్రమం గ్రాండ్ సక్సెస్ అయింది. యోగాంధ్ర-2025లో భాగంగా ప్రతిరోజు పలు రకాల అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా అనంతపురంలో దివ్యాంగులతో రాష్ట్ర స్థాయి యోగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తో పాటు పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. దివ్యాంగులు, పింఛన్ దారులు, వృద్ధులు ఏ విధంగా యోగా చేయాలన్నది ఇక్కడ ఆసనాలు వేసి చూపించారు. ఎమ్మెల్యే, కలెక్టర్ కూడా ఈ ఆసనాలు వేసి దివ్యాంగులను ఉత్తేజపరిచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో కార్యక్రమాన్ని అనంతపురంలో ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. వికలాంగులు, పింఛన్ దారులు మొత్తం 2300 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలిపారు. శిక్షణ ఇచ్చిన టీచర్లు, వెల్ఫేర్ అధికారులు అందరూ పెద్ద ఎత్తున ఇక్కడ పాల్గొని విజయవంతం చేశారన్నారు.



దివ్యాంగులు ఎవరెవరు ఎలాంటి ఆసనాలు చేయగలుగుతారో వాటిపై సూచనలు ఇస్తూ అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈనెల 21న వరల్డ్ రికార్డ్ లో భాగంగా యోగా కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందుకోసం ముందస్తుగానే సన్నాహాలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతి పాల్గొన్న ప్రతి ఒక్కరికి కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు. మరోవైపు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూచనలు మేరకు పెద్ద ఎత్తున ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 21న వైజాగ్ లో మూడు లక్షల మందితో నిర్వహించే కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కూడా పాల్గొంటున్నట్లు చెప్పారు. ప్రపంచం మొత్తం ఏపీ వైపు చూసే విధంగా ఆ కార్యక్రమం ఉండబోతుందని అనంతపురంలో కూడా ఆర్డిటి క్రీడా మైదానంలో వేలాది మందితో యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతపురంలో దివ్యాంగుల రాష్ట్ర స్థాయి యోగా కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కమలమ్మ, పలు కార్పొరేషన్ల డైరెక్టర్లు, డిఆర్ఓ ఏ.మాలోల, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి వినోద్, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, ఆర్డీఓ కేశవనాయుడు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆయుష్ డాక్టర్స్ డా.రామ్ కుమార్, డా.లాల్యానాయక్, యోగా గురువులు, దివ్యాంగులు,పాల్గొన్నారు.

## పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి విచ్చేసిన తిరుపతి ,పాలకొండ జనసేన ఎమ్మెల్యేలు

### స్వాగతం పలికి శాలువాతో సత్కరించిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి









**అనంతపురం జూన్ 14 నవభూమి :**దేశ రక్షణ కోసం ప్రాణ త్యాగం చేసిన మురళీ నాయక్ కుటుంబాన్ని పరామర్శించి ఆ కుటుంబానికి రూ.25 లక్షలు ఆర్థిక సహాయాన్ని అందిస్తామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇచ్చిన మాట మేరకు శనివారం పుట్టపర్తి లోని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి గారి క్యాంపు కార్యాలయానికి విచ్చేశారు. వారికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పుష్ప గుచ్చం అందించి స్వాగతం పలికారు.జన సేన ఎమ్మెల్యేలను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి వారిని శాలువాతో సత్కరించి భగవాన్ శ్రీ సత్యసాయి బాబా చిత్ర పటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి నియోజకవర్గ జన సేన నాయకులు పత్తి చంద్రశేఖర్, అబ్దుల్ , టీడీపీ నాయకులు రామాంజనేయులు, రామారావు ,లక్ష్మీపతి , గంగాధర్ నాయుడు ,సామకోటి ఆదినారాయణ , అంబులెన్స్ రమేష్ ,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వాడ వాడలా యోగా డెమో కార్యక్రమాలు





**మాడుగుల జూన్ 15 నవభూమి :**మాడుగుల : అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరిం చుకొని ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం ఉదయం యోగా డెమో కార్యక్రమాలు ఉత్సాహంగా నిర్వహించారు. మాడుగుల మండలం లోని అన్ని సచివాలయాల్లో గ్రామ ప్రజల భాగస్వామ్యం తో వివిధ రకాల యోగాసనాలు వేయించారు. అలాగే మండల తహసిల్దార్ కార్యాలయం లో తహసీల్దార్ రమాదేవి ఆధ్వర్యం లో యోగా కార్యక్రమాలు నిర్వహించారు.మండల పరిషత్ కార్యాలయంలో కూడా ఎంపిడిఓ కె.అప్పారావు ఆధ్వర్యం లో కూడా యోగాసనాలు వేయించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ రమాదేవి మాట్లాడుతూ ప్రతి రోజూ యోగా చేయడం వలన మానసిక ఉల్లాసం తో పాటు ఆరోగ్యం మెరుగుపడు తుందని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమం లో ప్రభుత్వ అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ఆరోపణలు నిరూపిస్తే రాజీనామా చేస్తా



**అమరావతి-నవభూమి:** వైసీపీ ఆరోపిస్తున్న విధంగా తల్లికి వందనం నిధులు మంత్రి లోకేశ్ జేబులోకి వెళ్లినట్లు నిరూపిస్తే నేను ఎమ్మెల్యే, మంత్రి పదవులకు రాజీనామా చేస్తా. నిరూపించలేకపోతే పులివెందుల ఎమ్మెల్యే పదవికి వైఎస్ జగన్ రాజీనామా చేయగలరా?' అంటూ మంత్రి ఎస్ సవిత సవాల్ విసిరారు. శనివారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. 'గత ప్రభుత్వం లో చిన్నారులకు మేనమామనని చెప్పుకున్న జగన్... ఆ ఐదేళ్లలో బకాయిలు పెట్టి కంసమామగా మారితే... ఆ బకాయిలన్నీ చంద్రబాబు చెల్లి స్తూ, తల్లికి వందనం అమలు చేస్తున్నారు. ప్రజల్ని డైవర్ట్ చేయాలని చూస్తే ప్రజలే జగన్ను అధికారం నుంచి డైవర్ట్ చేశారు. కనీసం ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదు' అంటూ మంత్రి సవిత ఎద్దేవా చేశారు.

నవభూమి
www.navabhoomi.in
6 | విజయవాడ
ఆదివారం
15,జూన్,2025

## త్రిశంకుస్వర్గంలో భాషోపాధ్యాయులు



**విశాఖపట్నం-నవభూమి :**గత వైసీపీ ప్రభుత్వంలో కొందరు అధికారులు అత్యుత్సాహంతో భాషోపాధ్యాయ (లాంగ్వేజ్ పండిట్లు) కేడర్‌ను రద్దు చేయడంతో వారంతా ఆరేళ్ల నుంచి త్రిశంకుస్వర్గంలో ఉండిపోయారు. ప్రస్తుతం మిగులు ఉపాధ్యాయులగా డీఈవో పూల్‌లో ఉన్న వారిని విద్యా శాఖ ఎక్కడ అవసరం ఉంటే అక్కడకు పంపిస్తోంది. ఏదైనా ఒక పాఠశాలలో టీచర్ దీర్ఘకాలిక సెలవుపై లేదా పదోన్నతిపై వెళ్లిపోతే ఆ స్థానంలో తాత్కాలికంగా పనిచేయాలని ఆదేశాలు ఇస్తోంది. 2008లో మెగా డీఎస్సీ ద్వారా తెలుగు, హిందీ, ఒరియా, ఉర్దూ, కన్నడ, తమిళం, సంస్కృత భాషల కోసం ఎంపికైన భాషోపాధ్యాయుల్లో కొందరికి తరువాత గ్రేడ్-1 పండిట్లుగా పదోన్నతి లభించింది. అయితే 2019 నవంబరులో వైసీపీ ప్రభుత్వం జీవో నంబరు 77 ద్వారా భాషాపోధ్యాయ వ్యవస్థను రద్దు చేసింది. దీంతో ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో పదోన్నతి లభించని 66 మంది డీఈవో పూల్‌లోకి వెళ్లిపోయారు. కేడర్ రద్దు చేసినప్పుడు ఆ పోస్టులో ఉన్నవారందరికీ పదోన్నతి కల్పిస్తే భవిష్యత్తులో ఇబ్బందులు ఉండవని తెలిసినా అధికారులు పట్టించుకోలేదు. ఉన్నతాధికారుల అనాలోచిత నిర్ణయాలతో గడచిన ఆరేళ్లలో భాషోపాధ్యాయులు నాలుగు సార్లు బదిలీలకు గురయ్యారు. నిబంధనల మేరకు ఒక టీచర్ ఒకే స్కూలులో ఎనిమిదేళ్లు పనిచేయవచ్చు. దానికి భిన్నంగా పండిట్లను ఎప్పుడు పడితే అప్పుడు బదిలీ చేయడం పరిపాటిగా మారింది. ఇటువంటి పరిస్థితులతో విసుగుచెందిన భాషోపాధ్యాయులు తమకు న్యాయం చేయాలంటూ 2024లో కోర్టును ఆశ్రయించారు.

## రక్తదానంతో ఆరోగ్యవంతమైన జీవితం ఎమ్మెల్యే దేవ





**అమలాపురం జూన్ 14( నవభూమి)** యువత స్వచ్ఛందంగా రక్తదానం చేయడం తోనే ఆరోగ్యవంతమైన జీవితం సాధ్యం అవుతుంది అని రాజోలు జనసేన ఎమ్మెల్యే దేవర ప్రసాద్ పేర్కొన్నారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా రాజోలు ప్రభుత్వ ఆసుపత్రి లోని శనివారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరంలో కొంతమంది దాతలు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన దాతలకు ప్రశంసా పత్రాలు అందజేసి ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు వయసు నిండి 45 కేజీల బరువు ఉన్న ప్రతి ఒక్కరు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని, యువత సామాజిక సేవా బాధ్యత తో రక్తదానం చేయడం అలవరచుకోవాలని, స్వచ్ఛందంగా ఏడాదికి 3 సార్లు అయినా రక్తదానం చేసే దాతలకు ఆరోగ్యకరమైన జీవితం సాధ్యం అవుతుంది అన్నారు. ఈ కార్యక్రమం లో వైద్యాధికారు లు వైద్య సిబ్బంది కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో మానస ఒత్తిడి దూరం: కలెక్టర్ మహేష్ కుమార్



**అమలాపురం. జూన్14. నవభూమి ప్రతినిధి :**ప్రతిరోజూ యోగాసనాలు చేయటం వలన మానసిక ఒత్తిడి దూరం అవుతుందని జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ తెలిపారు. ప్రతి ఒక్కరూ ఇంటి వద్ద యోగాసనాలు చేయవచ్చునన్నారు శనివారం ఉద్యోగులు సిబ్బందితో అమలాపురంలో . స్థానిక బాలయోగి స్టేడియం నందు యోగా మాస్టర్ ట్రైనిస్ ద్వారా యోగాంధ్ర ట్రైన్లు మాకు డ్రిల్ నిర్వహించారు. ముందుగా అందరూ తో ప్రతిజ్ఞ చేయించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా పట్ల అందరూ అవగాహన పెంచుకొని యోగాసనాలు వేయటం వలన ఆరోగ్యం మెరుగు పరుచుకోవచ్చని యోగాసనాలు చేయడం ఆరోగ్యంగా ఉంటామన్నారు యోగాసనాలు చేయటం వలన వ్యాధులకు దూరం అవుతా అన్నారు అందరూ కూడా యోగాసనాలు తప్పనిసరిగా వేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రాజకుమారి. కలెక్టరేట్ పరిపాలన అధికారి కాశీ విశ్వేశ్వర రావు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పి కృష్ణమూర్తి .జిల్లా వ్యవసాయ అధికారి బాసు బాబు. పశు వర్ధక శాఖ అధికారి వెంకట్రావు .ఆయుష్ వైద్యాధికారిణి కె విజయ కుమారి. యోగ ట్రైనర్లు వికాస్ జిల్లా మేనేజర్ జి రమేష్. అన్ని శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కోర్టు భవన సముదాయం బాపట్ల పట్టణంలోనే ఉండేలా ప్రభుత్వం చర్యలు

### జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి



**బాపట్ల-నవభూమి :**జిల్లా కోర్టు భవన సముదాయం బాపట్ల పట్టణంలోనే ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. జిల్లా కోర్టు భవన సముదాయానికి అవసరమైన స్థలాన్ని జిల్లా కలెక్టర్ శనివారం పరిశీలించారు. తూర్పు బాపట్లలో ఖాళీగా ఉన్న 7.5 ఎకరాల ప్రభుత్వ భూమిని పరిశీలించారు. అనంతరం ఇందిరానగర్ లో ఖాళీగా ఉన్న 2.80 ఎకరాల భూమిని పరిశీలించారు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములను ప్రభుత్వ అవసరాలకు వినియోగించాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న భూమి స్థితిగతులపై ప్రభుత్వానికి నివేదిక పొందుతామన్నారు. ఈ నేపథ్యంలో సంబంధిత దస్త్రాలను పంపాలని రెవెన్యూ అధికారులను ఆయన ఆదేశించారు. ఆయన వెంట బాపట్ల మండల తహసిల్దార్ సలీమా, సర్వేయర్లు వీఆర్వోలు తదితరులు ఉన్నారు.

## తిమ్మాయపాలెంలో యోగాంధ్ర కార్యక్రమం

### ఉదయాన్నే యోగాసనాలు చేయండి

### మీ ఆరోగ్యాన్ని కాపాడుకోండి

**మద్రిపాడు, (నవభూమి) :**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమం విజయవంతం చేయాలని కోరడంతో ఏపిఎం బుజ్జమ్మ ఆదేశాల మేరకు దాక్షాయని ఆధ్వర్యంలో తిమ్మాయిపాలెం గ్రామంలో యోగాసనాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉదయాన్నే యోగచేయడం వల్ల మన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు అని అదేవిధంగా రోజుకి కనీసం 30 నిమిషాల పాటు యోగాసనాలు చేయడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని ఈ సందర్భంగా ఆమె అన్నారు.



### రాష్ట్ర అభివృద్ధి

# కూటమి ప్రభుత్వంలోనే సాధ్యం

**చింతూరు-నవభూమి :**కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించామని సంక్షేమానికి పెద్దపీట వేసేమని రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి అన్నారు. సూపర్ సిక్స్ లో భాగంగా తల్లికి వందనం పథకాన్ని ప్రారంభించామని 67 లక్షల 27 వేల మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో 15000 చొప్పున 8745 కోట్ల రూపాయలు జమ చేశామని తెలిపారు.ఇంట్లో ఎంతమంది విద్యార్థులు ఉంటే అంతమందికి తల్లికి వందనం కార్యక్రమం కింద 15000 ఇస్తుంటే వైసీపీ నేతలు తప్పుడు ప్రచారాలు చేస్తూ విద్యార్థులకు తీరని ద్రోహం చేస్తున్నారనీ,రూ 2000 లోకేష్ జేబులోకి పోయాయంటూ వైసీపీ నేతలు దిగజారుడు ఆరోపణలు చేస్తున్నారనీ ఈ సందర్భంగా ధ్వాజమెత్తరు.అలాగే వైసీపీ పాలనలో 13000 ఇచ్చారు అంటే 2000 జగన్ జేబులోకి పోయాయా ? తాడేపల్లి ప్యాలస్ కు చేరాయా ? జగన్ పాలనలో 42 లక్షల మందికి మాత్రమే ఇస్తే కూటమి ప్రభుత్వం 67. 27 లక్షల మంది విద్యార్థులకు తల్లికి వందనం ఇస్తుంది.కుటుంబంలో ఒక్కరికే అనే షరతు పెట్టి పేద మధ్యతరగతి విద్యార్థులను వారి తల్లిదండ్రులను జగన్ మోహన్ రెడ్డి మానసికంగా వేధింపులకు గురి చేసిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు.కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యను అందిస్తాను ఎంతవరకు చదువుకుంటే అంతవరకు చదివిస్తాను మేనమామ గా చెబుతున్నాను అని మాటలు చెప్పి బడుగు బలహీన మైనార్టీ వర్గాలకు చెందిన 12 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసింది మీరు కాదా?2019 ఎన్నికల ప్రచారంలో మీ ఇంట్లో ఇద్దరు పిల్లల్ని బడికి పంపండి ఒక్కొక్కరికి రూపాయలు 15000 చొప్పున ఇస్తాము అంటూ భారతి రెడ్డి ప్రచారం చేయలేదా

### ఎమ్మెల్యే మిరియల శిరీష దేవి



?అధికారంలోకి వచ్చాక ప్రతి కుటుంబంలో ఒక్క విద్యార్థికి 13000 ఇస్తామని నాలుక మడత పెట్టింది నువ్వు కాదా జగన్ రెడ్డి ? పారదర్శకతకు పెద్దపీట వేస్తూ అర్హత ఉన్న ప్రతి విద్యార్థికి లబ్ధి చేకూరుస్తుంటే బెంగళూరులో కూర్చుని జగన్ రెడ్డి విషప్రచారం చేస్తున్నాడనీ అన్నారు.ప్రతి విద్యార్థి చదువుకునేందుకు దోహదపడే విధంగా నేరుగా వారి తల్లి సంరక్షకుని ఖాతాలో డబ్బులు వేస్తుంటే స్వాగతించకుండా తప్పుడు ప్రచారం చేయడం దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం.వైసిపి హయాంలో ఈ పథకం కోసం కేవలం 5000 కోట్లు ఖర్చు పెడితే కూటమి ప్రభుత్వం పదివేల కోట్లు మేరా ఖర్చు చేస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తుందనీ.రూ 2000 లోకేష్ బాబు కొట్టేసారంటూ వైసీపీ చేస్తున్న దుష్ప్రచారంపై జగన్మోహన్ రెడ్డి సమాధానం చెప్పాలి.విద్యార్థులకు పెట్టే చిక్కీలు, కోడిగుడ్లు, కందిపప్పులో కూడా కమిషన్లు తీసుకునే నీచ చరిత్ర మీదనీ గత ప్రభుత్వంలో అమ్మఒడి నిధులు ఎప్పుడు పడతాయని విద్యార్థులు వారి తల్లిదండ్రులు వేచి చూసేవారన్నారు.నేడు పాఠశాలలు ప్రారంభమైన రోజే విద్యార్థులు తల్లుల ఖాతాలో నగదు జమయ్యాయి. అంటే విద్యార్థుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏంటో అర్థం అవుతుందనీ విద్యార్థులు వారి తల్లిదండ్రుల సంతోషంగా ఉంటే జగన్ రెడ్డి అండ్ కో మాత్రం కళ్ళల్లో నిప్పులు పోసుకుంటున్నారనీ ఈ సందర్భంగా తెలియజేసారు.

# ప్రపంచ రక్తదాన దినోత్సవం వేడుకలు





**ఎమ్మిగనూరు,జూన్ 14 (నవభూమి ):**దేశాయ్ నెట్వర్క్ అసోసియేషన్ సౌజన్యంతో టీడీపీ నాయకులు గురురాజ్ దేశాయ్ ఆధ్వర్యంలో ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.జూన్ 14న ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకొని నందవరం మండలంలో వందలాది మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు, నందవరం తెలుగుదేశం పార్టీ నాయకులు గురురాజ్ దేశాయ్ ఆధ్వర్యంలో, దేశాయ్ అసోసియేషన్ సౌజన్యంతో ఈ రక్తదాన శిబిరం విజయవంతంగా నిర్వహించ బడింది.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మల్లెల ఆల్ఫ్రెండ్ రాజు, నందవరం టిడిపి నాయకులు నారాయణ రెడ్డి,మండల క్లస్టర్ ఇంచార్జ్ కాసింవలి, మట్లాడుతు ఇలాంటి సేవాకార్యక్రమాలు చెయ్యడం టిడిపి పార్టీ కి ప్రజలలో మంచి గౌరవాన్ని తీసుకొస్తుందని అన్నారు.ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకులు గురురాజు దేశాయ్ మాట్లాడుతూ, "ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలి. దీనివల్ల ఎంతో మంది ప్రాణాలు నిలబెట్టవచ్చు. అత్యవసర సమయాల్లో రక్తం అందుబాటులో ఉండటం చాలా ముఖ్యం. ప్రాణాలను రక్షించే ఈ మహత్తర కార్యంలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికీ మా ధన్యవాదాలు, అని అన్నారు. తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతుందని, ఇలాంటి సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తుందని ఆయన తెలిపారు.ఈ రక్తదాన శిబిరంలో యువతతో పాటు పలువురు పెద్దలు కూడా ఉత్సాహంగా పాల్గొని తమ సామాజిక బాధ్యతను చాటుకున్నారు. ఈ కార్యక్రమం స్థానికంగా ప్రజల మన్ననలను పొందింది.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రామకృష్ణ రెడ్డి, సత్య రెడ్డి, ఐటీడీపి నాయకులు వీరేష్, మాచాపురం నాయకులు మాబహుస్సేన్, వంకగడ్డ అబ్దుల్, బి.సుబాన్, యం.గని, వి.మిన్నల్లా, యం.కాశిం, వజీద్, సందీప్, యు.షబ్బీర్, ఇబ్రంపురం గాలెప్ప, యస్ సి కాలనీ నాయకులు బండారి ప్రకాష్, కె శివ, పోతప్ప, అజయ్, దనీల్, మరియు దేశాయ్ యూత్ సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

### యోగాతో ఆరోగ్యం, సంతోష ఫలాలను

# ప్రజలు అందుకోవాలి



**పిట్టలవానివారిపాలెం-నవభూమి:** అభివృద్ధి, సంక్షేమం, యోగాతో ఆరోగ్యం, సంతోష ఫలాలను ప్రజలు అందుకోవాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. యోగాంధ్ర అవగాహన కార్యక్రమాలలో భాగంగా జిల్లాస్థాయి యోగాసనాల ప్రదర్శన పిట్టలవానివారిపాలెం మండలం పివి పాలెం గ్రామం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో శనివారం జరిగింది. కేర్ నాచురోపతి వైద్య కళాశాల విద్యార్థులు నిర్వహించిన ప్రదర్శనలు అందరిని ఎంతగానో ఆకట్టుతున్నాయి. అనంతరం గ్రామ ప్రధాన కూడలి వరకు ర్యాలీగా వెళ్లి మానవహారం నిర్వహించారు. యోగాతో ప్రజలకు కలిగే ప్రయోజనాలను నినదిస్తూ యువతీ యువకులు ఉత్సాహంగా ర్యాలీలో ముందుకు సాగారు. వికసిత్ భారత్ లక్ష్యంతో స్వర్ణాంధ్ర సాధన దిశగా ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. వికసిత్ భారత్ దిశగా కేంద్రం, స్వర్ణాంధ్ర దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వాలు అడుగులు వేస్తుండగా, వాటి ఫలాలను ప్రజలు అందుకోవాలన్నారు. మానసిక సమతుల్యత లేని సమాజాన్ని యోగా సరి చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరు తమ ఉద్యోగాలు, పనులలో ఒత్తిడికి గురవుతూ ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. మానసిక

### జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి



ఒత్తిడి నుంచి ప్రజలను యోగా విముక్తి కల్పిస్తుందన్నారు. నాణ్యమైన జీవితం యోగాతోనే సాధ్యమన్నారు. నాచురోపతి యోగా జీవితంలో ఒక భాగం కావాలన్నారు. యోగాసనాలతో కలిగే ప్రయోజనాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. ఎలాంటి ఖర్చు, మందులు లేకుండా రోగాలు నివారించడం యోగాతోనే సాధ్యమన్నారు. ఈనెల 21వ తేదీన చరిత్రలో ఎన్నడు లేనంత భారీ స్థాయిలో విశాఖపట్నంలో ప్రపంచ యోగ దినోత్సవాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. ప్రధానమంత్రి మోడీ హాజరయ్యే ఈ కార్యక్రమానికి అనుబంధంగా జిల్లా కేంద్రమైన బాపట్ల సూర్యలంకలో పదివేల మందితో యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలంతా ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ముఖ్యంగా విద్యార్థులు యోగాసనాలతో తమ ఆరోగ్యాన్ని పదిలంగా ఉంచుకోవాలని ఆయన సూచించారు. కేర్ నాచురోపతి వైద్య కళాశాల విద్యార్థుల ప్రదర్శనలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయన్నారు. ఆ విద్యార్థులు జిల్లాస్థాయి యోగాసనాలలోనూ ప్రథమ స్థాయిలో నిలవడంపై ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఎ పి.డి. కె.శ్రీనివాసరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ ఎస్ విజయమ్మ, డ్వామా పిడి జయలక్ష్మి, మహిళ శిశు సంక్షేమ శాఖ పిడి రాధా మాధవి, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వేణుగోపాలరావు, ఎక్సైజ్ శాఖ పర్యవేక్షకులు వెంకటేశ్వర్లు, మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఖాదర్ పూర్ దళితవాడలో యోగాంధ్ర కార్యక్రమం

**మద్రిపాడు. (నవభూమి)న్యూస్ :**ఉదయాన్నే యోగాసనాలు చేయండి మీ ఆరోగ్యాన్ని కాపాడుకోండి మహిళా పోలీస్ వెంకట కల్పన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమం విజయవంతం చేయాలని కోరడంతో ఎంపీడీవో నాగేశ్వర ప్రసాద్ ఆదేశాల మేరకు మహిళా పోలీస్ ఆధ్వర్యంలో ఖాదర్పూర్ దళితవాడలో యోగాసనాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉదయాన్నే యోగం చేయడం వల్ల మన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు అని అదేవిధంగా రోజుకి కనీసం 30 నిమిషాల పాటు యోగాసనాలు చేయడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని ఈ సందర్భంగా ఆమె అన్నారు.

## ఎమ్మెల్యే చింతమనేని మర్యాదపూర్వకంగా కలిసిన దెందులూరు డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాస్



**దెందులూరు జూన్ 14 నవభూమి :**దెందులూరు మండలంలో వివిధ పనుల మీద తాసిల్దార్ కార్యాలయానికి వచ్చే ప్రజలను పదేపదే తిప్పకుండా ప్రజల వారి న్యాయమైన సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సమస్యల పరిష్కారానికి బాధ్యతగా పనిచేసి మంచి పేరు మరింత మంచి పేరు తెచ్చుకోవాలని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ పలువురు ఉద్యోగులకు సూచించారు. ఏలూరు రూరల్ మండలంలో పనిచేస్తూ బదిలీల్లో భాగంగా దెందులూరు మండల డిప్యూటీ తాసిల్దారుగా బదిలీపై వచ్చి బాధ్యతలు తీసుకుంటున్న అంతర్వేది శ్రీనివాస్ దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ ను మర్యాదపూర్వకంగా కలిసి బొకేటను అందజేశారు.


## జనసేన పార్టీ రాష్ట్ర కార్యక్రమాల నిర్వహణ కమిటీ చైర్మన్‌కు విన్నకోట జన్మదిన శుభాకాంక్షలు



**బాపట్ల - నవభూమి :**జనసేన పార్టీ రాష్ట్ర కార్యక్రమాల నిర్వహణ కమిటీ చైర్మన్ శ్రీ కళ్యాణం శివ శ్రీనివాసరావు జన్మదిన సందర్భంగా మంగళగిరి సెంట్రల్ పార్టీ ఆఫీస్ లో బాపట్ల నియోజవర్గ నాయకులు విన్నకోట సురేష్ కలిసి శుభాకాంక్షలు తెలియచేయండి జరిగింది.. ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజవర్గ నాయకులు కారుమూరి అంజేనేష్, పసుపులేటి మహేష్,విష్ణుమొలకల చంద్రమోహన్,తిరుమలశెట్టి సాగర్,కంచర్లపల్లి నరేంద్ర, పెద్ది నాగు తదితరులు పాల్గొన్నారు.

## యోగా దినోత్సవంలో పాల్గొన్న జడ్పీ చైర్ పర్సన్ గిరిజమ్మ





**అనంతపురం జూన్ 14 నవభూమి :**11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా స్థానిక పోలీస్ పరేడ్ మైదానం నందు ఏర్పాటు చేసిన యోగా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా.వినోద్ కుమార్ ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ శ బోయ గిరిజమ్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మొదటగా జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభించారు, అనంతరం జిల్లా స్థాయి అధికారులు, ఉద్యోగస్తులు , విభిన్న ప్రతిభావంతుల తో కలిసి యోగా శిక్షకులచే సూచించిన యోగాసనాలను వేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ గిరిజమ్మ మాట్లాడుతూ యోగా మన భారత సంస్కృతిలో భాగమని, భావి తరాలకు మన సంస్కృతి సంప్రదాయాల పట్ల అవగాహన పెంచాలని, యోగా వలన మానసిక, శారీరక ధృడత్వం పెంపొందుతుందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అనంతపురం అర్బన్ నియోజకవర్గ సభ్యులు, జిల్లా జాయింట్ కలెక్టర్,యోగా గురువులు, దివ్యాంగులు, ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మాజీ సైనికులు సంక్షేమ సంఘం బాపట్ల జిల్లా నూతన కమిటీకి తాండ్ర శుభాకాంక్షలు

**బాపట్ల-నవభూమి :** బాపట్ల జిల్లా మాజీ సైనికుల అసోసియేషన్ కు నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు .రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావుబాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘానికి నిజాంపట్నం అసోసియేషన్ కార్యాలయంలో జిల్లా లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘానికి మద్దతు తెలియ జేసిన అన్ని ప్రాంతాల అసోసియేషన్ ల ప్రతినిధులతో ఎన్నికలు నిర్వహించబడినవి. బాపట్ల జిల్లా అసోసియేషన్ కమిటి కొరకు నిర్వహించబడిన ఎన్నికల లో బాపట్ల, చినగంజాం, చందోలు, చెరుకుపల్లి, నిజాంపట్నం , రేపల్లె డివిజన్ ల అసోసియేషన్ ల ప్రతినిధులు పాల్గొన్నట్లు రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు తెలియ జేశారు. ఈ ఎన్నికలకు గుంటూరు జిల్లా లోని పొన్నూరు , తెనాలి అసోసియేషన్ ల అధ్యక్షులు షేక్ మస్తాన్ , కనపర్తి మహారాజు లు ఎన్నికల అధికారులుగా వ్యవహరించగా, రాష్ట్ర కమిటి తరుపున అధ్యక్షులు



తాండ్ర తో పాటు రాష్ట్ర కమిటి న్యాయ సలహాదారులు ప్రముఖ న్యాయవాది నారాయణం కమల్ కుమార్ లు పర్యవేక్షించినట్లు రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర తెలియ జేశారు. బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘానికి గౌరవాధ్యక్షులు గా చందోలు కు చెందిన మొహమ్మద్ ఆయుబ్, అధ్యక్షులు గా సీనియర్ మాజీ సైనికులు , రెండు పర్యాయాలుగా బావాజీ పాలెం సర్పంచ్ అయినటువంటి నజీర్ అహమ్మద్, వైస్ ప్రెసిడెంట్ గా బాపట్ల కు చెందిన బాలా శివా రెడ్డి, జనరల్ సెక్రటరీ గా రేపల్లె డివిజన్ అధ్యక్షులు సుభాని బెగ్, జాయింట్ సెక్రటరీ గా చెరుకుపల్లి అసోసియేషన్ అధ్యక్షుడు టి సుబ్బారావు, కోశాధికారిగా బాపట్ల కు చెందిన షేక్ నిజాముద్దీన్ , లీగల్ అడ్వైజర్ గా చినగంజాం కు చెందిన సీనియర్ మాజీ సైనికులు ప్రముఖ న్యాయవాది విఠల్ రెడ్డి లు ఎన్నుకోబడినట్లు తెలియ జేసి నూతన కమిటీ కి శుభా కాంక్షలు తెలియ జేశారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం తరపున నిజాంపట్నం అసోసియేషన్ కార్యాలయంలో బాపట్ల జిల్లా కమిటి కొరకు ఎన్నికల ఏర్పాట్లు నిర్వహించిన నిజాంపట్నం అసోసియేషన్ అధ్యక్షులు షేక్ సుల్తాన్ కు వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ గౌస్ లతో పాటు సభ్యులు అందరికి రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు ధన్యవాదాలు తెలియ జేశారు. కార్యక్రమంలో బాపట్ల జిల్లాలోని పలు అసోసియేషన్ ల మాజీ సైనికులు పాల్గొన్నారు.

నవభూమి
www.navabhoomi.in
7 విజయవాడ
ఆదివారం
15.జూన్.2025

# వార్డుల్లోని ప్రధాన సమస్యలు పరిష్కరించండి


**ఇచ్ఛాపురం-నవభూమి:**మునిసిపాలిటీ పరిధిలో గల పలు వార్డుల్లో పేరుకుపోయిన ప్రధాన సమస్యలు తక్షణమే పరిష్కరించాలని జనసేన పార్టీ ఇన్‌చార్జి దాసరి రాజు అధికారులను కోరారు. ఈమేరకు శుక్రవారం మునిసిపల్ కార్యాలయంలో కమిషనర్ ఎన్.రమేష్ వినతి పత్రాన్ని అందజేశారు. 22వ వార్డు సత్యసాయి స్ట్రీట్ శాంతినికేతన్ రోడ్డు డ్రైనేజ్ వ్యవస్థ అస్తవ్యస్థంగా ఉంది. 15 ఏళ్ల కిందట వేసిన కొళాయిలు కావడంతో సక్రమంగా నీరు రావడం లేదని, అందువల్ల తక్షణమే పనులు చేపట్టాలని కోరారు. అలాగే 20వ వార్డు కొండపోలమ్మ కాలనీ ఏర్పాడి సుమారుగా 25 ఏళ్లు దాటింది. ఇంతవరకు ఈ కాలనీలో రోడ్లు కానీ, డ్రైనేజ్ కాని స్ట్రీట్ లైట్లు కాని లేవు. దీంతో ప్రలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. 10వ వార్డులో ప్రధాన వీధుల్లో రోడ్లు, డ్రైనేజ్ నిర్మాణం చేపట్టాలి, మునిసిపాల్టీ పరిధిలో గల 23 వార్డుల్లో స్ట్రీట్ లైట్లు సరిగ్గా పనిచేయడం లేదు. వెంటనే లైట్లు బాగుచేయాలని కోరారు. శుక్రవారం నిర్వహించిన మునిసిపల్ షాపుల వేలం పాటల విషయంలో ప్రజలకు పూర్తిస్థాయిలో సమాచారం లేదని, ప్రజలకు పూర్తిస్థాయిలో సమాచారం అందజేసి మళ్లీ వేలం పాటలు నిర్వహించాలని కోరారు కార్యక్రమంలో జననేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిప్పన దుర్యోధనరెడ్డి, రోకళ్ల వాసు, ప్రేమ్‌కుమార్, కలియా, శ్యామ్, రుక్మాంగధరావు తదితరులు పాల్గొన్నారు



# పంచపాదిరీలు మీరు ఎవరికి మాదిరి? చివరకు మీ దరి ఏదీ?

◆ నవభూమి వార్త కథనంపై గుండెలు బాదుకున్న పాదిరీలు జనంలో ఉన్న నిజం జర్నలిజం అదే నవభూమి నైజం

**ఆదోని,జూన్14(నవభూమి ప్రతినిధి):** సీఎస్ఐ రాయలసీమ డయాసిస్‌లో పంచపాదరిల ఏడుపు బూతు పురాణం రూపంలో కట్టలు తెంచుకుంటోంది. "సీఎస్ఐలో పంచపాదిరీలు..రక్తపు మరకలు" అనే శీర్షికన వెలువడిన నవభూమి వార్త కథనం పాఠకులకు విధితమే! ఈ వార్త కథనం సీఎస్ఐ రాయలసీమ డయాసిస్ అంతటా సంచలనం రేపింది. పలువురి ప్రశంసలు అందుకుంది. ఐతే పంచపాదిరీలు అయినటువంటి దేవసహాయం, జాకబ్ ఫ్రాంక్, సీ.ఎం.డానియేల్, బి.ప్రభాకర్, బి.వి. మోహన్‌ల ఏడుపు చెప్పనలవి కాదు. గుండెలు బాదుకుంటున్నారు..నోళ్లు పారేసుకుంటున్నారు. బూతు పురాణంలో నవభూమి ప్రతినిధి మేసా దేవిడ్‌కు వ్యంగ్యోకులతో కూడిన సలహాలు, బెదిరింపులు, అదిలింపులు, అవినీతి ఆరోపణలు, కులం పోటులు...చివరకు నవభూమి వార్త దిన పత్రిక చదవకండి .. వారియర్స్ గ్రూపులో ఎవరూ పోస్టుచేయకండి అంటూ ..అబ్బో ఒకటి కాదు వారి ఏడుపు...కుళ్లి కుళ్లి అక్షర రూపంలో ఏడుస్తున్నారు. సోషల్ మీడియాలో పోస్టింగులు పెట్టుకుంటూ శు నకానందం పొందుతున్నారు. అసలు నవభూమి దిన పత్రికను చదవొద్దు అని చెప్పడానికి ఈ పంచపాదిరీలు ఎవరు? వారు చెప్పినంత మాత్రాన పాఠకులు చదవడం మానేస్తారా? వారి తిక్క కాకపోతే!! వారికి తెలియంది ఏమిటంటే అనేక మంది పాఠకులు నవభూమి దిన పత్రికను అభినందిస్తూ ఈ రోజు పంచపాదిరీల కథలు ఏమి లేవా? అంటూ ఎంతో ఆసక్తితో వాకబు చేశారు. వారి నీచ రాత కోతలను చూస్తే వారు పాదిరిలేనా అనిపిస్తుంది. బూతు పురాణం పలికే ఈ పాదిరీలు చర్చీల్లో భక్తులకు ఏం బోధిస్తారు? వీళ్లు ఎవరికి మాదిరి? వాళ్లలో మార్పు రాకపోతే చివరకు వారికి గాదారే దరి..గతి!! దూకి చావడం మేలు!! లేదా తెల్లటి నిలువుటంగీలను వదిలి ఏద్కైనా రాజకీయ పంచన చేరడం మేలు. అసలు పాదిరి పనికి వీళ్లు ఎలావచ్చారో ఆ దేవుడికే తెలియాలి! బి.వి.మోహన్ అనే పాదిరి మేసా దేవిడ్‌పై ఏడుస్తూ అనవసరంగా కలం జారవిడిచినాడని





ఏడుపు! జర్నలిజం పవిత్రమైనది..

మెయిన్ ఛానల్‌మీడియాలో వస్తేనే వార్త అంట! ఈ పాదిరి అజ్ఞానానికి ఏమనాలి? జర్నలిజం పవిత్రమైనది అని మాట్లాడే బి.వి.మోహన్‌కు పాదిరి పని కూడా అత్యంత పవిత్రమైంది..ఎంతో పరిశుద్ధంగా ఉండాలి..వివాదాలకు దూరంగా ఉండాలి..నోరు పారేసుకోకూడదు అనే ఇంగిత జ్ఞానం లేకుండా పోయిందా? మెయిన్ ఛానల్ గురించి మాట్లాడే బి.వి.మోహన్ మెయిన్ చర్చిలో ఎందుకు పనిచేయడం లేదో తనను తాను ప్రశ్నించుకోవాలి. బిషప్‌ను లూసీఫర్ అని సంబోధిస్తావు..ఇష్టానుసారంగా బూతులు మాట్లాడుతావు.. ఉన్నట్టుండి బ్లడ్ ప్లజర్ పెంచుకుని ఊగిపోతావు. అసలు బి.వి. మోహన్ అనడం కన్నా బి.పీ. మోహన్ అనడం మేలు. ఒక పాదిరిగా ఎలా మెలగాలో తెలుసుకో! అందరికీ ఒక మాదిరిగా ఉండటం నేర్చుకో!! కంట్రోల్‌లో ఉండటం అలవర్చుకో! ఇంకో పాదిరి జేకబ్ ఫ్రాంక్ ఏడుపు ఏడుపు కాదు!! నవభూమి ప్రతినిధి మేసా దేవిడ్ మీద లేనిపోని నిరాధారమయిన ఆరోపణలు. రెండు కులాల సర్టిఫికేట్లు ఉన్న మేసా దేవిడ్ మా మీద వార్తలు రాయడమా? మా పేర్లను రాసే దమ్ము..ఎక్కడిది అంటూ ఒకటే ఏడుపు!! సదరు పాదిరికి తెలియంది ఏమిటంటే మేసా దేవిడ్‌కు ఉన్నది ఒకటే కలం..అదే ఆయన కులం. నిజంగా సదరు జాకబ్ ఫ్రాంక్ దగ్గర ఆధారాలుంటే మేసా దేవిడ్ మీద కేసులు ఎందుకు పెట్టకూడదు? లక్షలు తిన్నాడని..బిషప్ దగ్గర ప్రాపకం కోసం వార్త కథనాలు రాస్తున్నాడని నిరాధారమైన ఆరోపణలతో ఏడుపు. మేసా దేవిడ్ మీద చేసిన ఆరోపణలను నిరూపిస్తే తక్షణమే జర్నలిజం రంగం నుంచి తప్పుకుంటాడు. లేకపోతే తెల్లటి నిలువుటంగీలను వదిలి పాదిరి పని నుండి తప్పుకుంటావా? జాకబ్ ఫ్రాంక్ ఆయన పాదిరిగా ఎక్కడ పని చేస్తే అక్కడ రాయలేని దగుల్బాజీ పనులు. గుత్తి పోలీసు స్టేషన్‌లో ఒక సీఐ ఎదుట తలవంచుకుని నిలబడలేదా? చివరకు ఇదే బిషప్ ది రయిట్ రెవ. డా. పి.ఐజక్ వరప్రసాద్ మిమ్మల్ని పోలీసు కేసు నుండి కాపాడలేదా? ఆధారాలు కావాలా? కావాలంటే న్యాయస్థానంలో కలుసుకుందాం. ఇంకో పాదిరి దేవసహాయం అంటాడు పంచపాదిరీలు ఏనుగులంట.. వాళ్లు వీధుల్లో పోతుంటే వెనక గ్రామ సింహాలు మొరుగుతుంటాయట! ఈ పాదిరికి తెలియనిది ఏమిటంటే వీధుల్లో పీనుగులు కూడా పోతుంటే మొరుగుతుంటాయి! వాళ్లు ఏనుగుతో పోల్చుకుంటే నవభూమి ప్రతినిధి సింహం. సింహం సింగిల్‌గా వస్తుంది. పందులే మంద మందగా వస్తాయి అనే విషయం కూడా తెలుసుకోవాలి. మేసా దేవిడ్ కలం తల వంచని కలం. అదిలింపులు.. బెదిరింపులకు వణకని తొణకని కలం. అవినీతిని, అక్రమార్కులను చీల్చి చెండాడుతుంది. మేసా దేవిడ్ " ప్రిఫర్ టు డయియాజ్ ఏ లయన్ టు లివ్ ద్యాన్ యాస్!".. గాడిద మాదిరిగా వందేళ్లు బతకడం కన్నా ఒక్క రోజు సింహంగా బతికి చచ్చే నైజం తనది. 30 ఏళ్ల తన జర్నలిజంలో మచ్చ లేని వ్యక్తి. ఆయన అక్షరాలకు మసి పూయాలనుకుంటే ఆకాశం మీద ఉమ్మేసుకోవడమే! అసలు సీఎస్ఐ రాయలసీమ డయాసిస్‌లో దాదాపు వంద మంది పాదిరీలుంటే మీ ఐదు మంది మాత్రమే డయాసిస్‌కు పంచేంద్రియాలా? పోరాటం చేయడానికి? మూడేళ్లలో మీరు సాధించింది ఏమిటీ? ఇక జర్నలిజం గురించి అక్షర జ్ఞానంలేని పాదిరీలు కూడా జర్నలిజం గురించి సలహాలు ఇచ్చేవారు బయలుదేరారు. ఒకటి గుర్తుంచుకోండి జనంలో ఉన్న నిజం జర్నలిజం. ఆ నిజంలో ఉన్నది మేసా దేవిడ్ కలం. ఇలాంటి పాదిరీల గుండెల్లో కలకలం రేపుతుంది ఆయన నిఖార్సయిన జర్నలిజం.ఇది అక్షరాల నిజం!!

# చౌక దుకాణాల ద్వారానే రేషన్ సరుకులు ఉపయోగం

### జనసేన మండల కన్వీనర్ అక్బర్



**ఆత్మకూరు నవభూమి జూన్ 14 :**ప్రజలకు చౌక దుకాణాల ద్వారానే రేషన్ సరుకులు ఇవ్వడం ఎంతో ఉపయోగకరమని ఏఎస్పేట మండల జనసేన అధ్యక్షులు అక్బర్ తెలిపారు.రేషన్ దుకాణాల ద్వారానే రేషన్ సరుకులు ఇస్తాం కార్యక్రమంలో భాగంగా ఏ.ఎస్.పేట మండలం అనుమసముద్రం గ్రామ పంచాయతీ నందు రేషన్ షాపు పునః ప్రారంభం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ అక్బర్ బాషా , జనసేన నాయకులు నాయబ్ తదితరులు పాల్గొన్నారు.జనసేన పార్టీ కన్వీనర్ అక్బర్ బాషా మాట్లాడుతూ వ్యాన్ కోసం ఎదురు చూడటం, వీధి చివర నుంచోవటం, సెలవులు పెట్టి వ్యాన్ ఎప్పుడు వస్తుందా? అని వేచి చూడాల్సిన అవసరం లేదు. ఎప్పుడు కావాలంటే అప్పుడు రేషన్ షాపుకి వెళ్లి సరుకులు తెచ్చుకోవచ్చు. దివ్యాంగులు, 65 ఏళ్ల పైబడిన వారికి మాత్రం ఇంటి వద్దే రేషన్ ఇస్తారు అని తెలియజేశారు. గత ప్రభుత్వం లో రేషన్ బండి పెట్టి కనీసం 80% కూడా ఇవ్వకుండా వెళ్లిపోతున్నారు. కానీ ఇప్పుడు కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం జనాలకి చాలా బాగా నచ్చింది అని వినియోగదారులు అంటున్నారు. దాదాపు 1020 కార్డులు ఉన్న అనుమసముద్రం పంచాయతీలో ఇప్పటి వరకూ 95%కార్డు దారులు వచ్చి రేషన్ తీసుకొని వెళ్లినట్టు రేషన్ షాప్ డీలర్ షైక్ షేరజ్ జాస్మిన్ తెలిపారు.రేషన్ షాప్ నందు జొన్నలు బియ్యం పంచదార అందుబాటులో ఉన్నాయని షేరజ్ జాస్మిన్ తెలియజేశారు.

# ఘనంగా టిడిపి పట్టణ అధ్యక్షులు జన్మదిన వేడుకలు



**ఆత్మకూరు నవభూమి జూన్ 14 :**తెలుగుదేశం పార్టీ ఆత్మకూరు పట్టణ అధ్యక్షులు చంద్ర రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. 12వ వార్డు మాజీ కౌన్సిలర్ నాగభూషణమ్మ ఆధ్వర్యంలో టిడిపి పట్టణ అధ్యక్షులు చంద్రారెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. పన్నెండవ వార్డు మాజీ కౌన్సిలర్ నాగభూషణమ్మ,రత్తయ్య, వసంత్, టిడిపి పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు.. భారీ కేకులు కట్ చేసి స్వీట్లు పంచి టపాసాలు కాల్చి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కౌన్సిలర్లు పట్టణ తెలుగుదేశం పార్టీ నేతలందరూ స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు హాజరయ్యారు... వార్డు పరిధిలోని ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా లడ్డూలు పంచారు.. ఈ కార్యక్రమంలో వార్డుకు చెందిన బాలకొండయ్య, మస్తానయ్య, ప్రవీణ్, పెంచలయ్య, కృష్ణయ్య తదితరులు హాజరయ్యారు..

# ప్రముఖ సినీ నటుడు అల్లం గోపాలరావు మృతి

◆ గుండుగోలను గ్రామానికి చెందిన బుల్లితెర నటుడు గోపాలరావు మృతితో విషాదఛాయలు



**దెందులూరు జూన్ 14 నవభూమి :**ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి కళాకారుడు,సినీనటుడు, బుల్లితెర కళాకారుడు అల్లం గోపాలరావు మృతికి సీపీఐ , ఏపీ ప్రజానాట్యమండలి, బి కే యం యు ఏలూరు జిల్లా సమితులు ఘన నివాళులు గుండుగోలను గ్రామస్తులు ఘన నివాళులు అర్పించారు. ప్రజానాట్యమండలి కళాకారుడు, సినీ నటుడు అల్లం గోపాలరావు మృతికి సీపీఐ , ఏపీ ప్రజా నాట్యమండలి, బి కే యం యు జిల్లా సమితులు ఓ ప్రకటనలో తీవ్ర సంతాపం తెలిపాయి. గోపాలరావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్త పరిచాయి..సీపీఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, బి కే యం యు జిల్లా కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు, ప్రజానాట్యమండలి ఏలూరు ఏరియా కార్యదర్శి తమ్మా విశ్వేశ్వరరావు మాట్లాడుతూ గోపాలరావు తొలినాళ్ళలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రజానాట్యమండలిలో ప్రముఖ పాత్ర నిర్వహించారన్నారు. అభ్యుదయ భావాలు కలిగిన గోపాలరావు సమాజంలో మంచి మార్పుకు ఎనలేని కృషి నిర్వహించారన్నారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఏఐవైఎఫ్ అధ్యక్షులుగా పనిచేశారని వారు పేర్కొన్నారు.సామాజిక రుగ్మతలు రూపుమాపేందుకు, ప్రజలలో చైతన్యం నింపేందుకు ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో అనేక సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టి తనవంతు కృషి నిర్వహించిన గొప్ప అభ్యుదయవాది గోపాలరావు అన్నారు.ఆతర్వాత కాలంలో సినీ రంగంలో ప్రవేశించారని పలు చిత్రాల్లో, సీరియల్స్ లో నటించి నటుడుగా మంచి గుర్తింపు పొందారన్నారు. నేటికీ అనేక సీరియస్ లో నటిస్తున్నారని వారు తెలిపారు.అభ్యదయ భావాలు కలిగిన గోపాలరావు మృతి కళా రంగానికి తీరని లోటని వారి పేర్కొన్నారు. అల్లం గోపాలరావు మృతికి ఏలూరు జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ డాంగే, ప్రజానాట్యమండలి నాయకులు బళ్ళ కనక దుర్గారావు, గేదెల నాగేశ్వరరావు, పల్లె వెంకట నారాయణ, వాకాడ రాజారావు, సిపిఐ నాయకులు కడుపు కన్నయ్య, యర్రా వెంకటేశ్వర్లు, అభ్యుదయ వాదులు పి పీ శాస్త్రి, పిఎస్ చందు, ఎస్ సంజీవరావు, ఎం సాంబశివరావు తదితరులు సంతాపం తెలిపారు. గుండుగోలు గ్రామానికి చెందిన బుల్లితెర నటుడు మృతి చెందడంతో గుండుగొలను విషాదఛాయలు కమ్ముకున్నాయి. పలువురు ప్రముఖులు గోపాలరావు మృతికి సంతాప ప్రకటించారు. ప్రముఖ సంఘసంస్కర్త సీనియర్ జర్నలిస్ట్ . సమాజ శ్రేయసే తన శ్రేయస్సుగా గుండుగోలను వాట్సప్ గ్రూపు నడుపుతున్న అడ్మిన్ సీనియర్ రిపోర్టర్ సుమన్ గోపాలరావు మృతికి సంతాపం ప్రకటించారు.

# జనసేన పార్టీ ప్రోగ్రాం కమిటీ కోఆర్డినేటర్ శ్రీ కళ్యాణం శివ శ్రీనివాసరావు జన్మదిన వేడుకలలో నామన



**బాపట్ల - నవభూమి :** జనసేన పార్టీ కేంద్ర ముఖ్య కార్యాలయం నందు జనసేన పార్టీ ప్రోగ్రాం కమిటీ కోఆర్డినేటర్ శ్రీ కళ్యాణం శివ శ్రీనివాసరావు జన్మదిన వేడుకలలో పాల్గొని కేక్ కట్ చేసి దుశ్శాలువతో సన్మానించిన బాపట్ల నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ ఈ కార్యక్రమంలో బాపట్ల రూరల్ మండల పార్టీ అధ్యక్షులు దాసరి ఏసుబాబు, పిట్టలవాని పాలెం మండల పార్టీ అధ్యక్షులు హుస్సేన్ బేగ్ , కర్లపాలెం మండల పార్టీ ఉపాధ్యక్షులు చిలకల సురేంద్ర, ఉమ్మడి గుంటూరు జిల్లా లీగల్ సెల్ సభ్యురాలు , ఏరియా హాస్పిటల్ డెవలప్మెంట్ సభ్యురాలు జిడుగు విజయ మాధురి, ఆకిశెట్టి నాగమల్లేశ్వరి, సర్పంచ్ గుర్రపుశాల జగ్గయ్య , షైక్ కరీముల్లా, బెజ్జం బాబు, చల్లపల్లి ఏసోబు, జిడుగు రాజేష్, ఆకిశెట్టి శ్రీకాంత్, సిగిరిశెట్టి సంజయ్ నాయుడు, జనసేన నాయకులు కార్యకర్తలు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డీటీసంస్థను రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిదీ

◆ తక్షణం ఆర్డీటీకి ఎస్‌సీఆర్ఏ రిజిస్ట్రేషన్ రెన్యూవల్ చేయాలి బహుజన యువసేన డిమాండ్

◆ తలారి రంగయ్య చేపట్టిన ఆర్డిటి పరిరక్షణ యాత్రకు సంఘీభావం



**అనంతపురం జూన్ 14 నవభూమి :**ఆర్‌డిటి సంస్థ ఎఫ్‌సిఆర్ అండ్ వెంటనే పునరుద్ధరించాలని మాజీ ఎంపీ తలారి రంగయ్య చేపట్టిన పాదయాత్రకు బహుజన యువసేన తరపున సంఘీభావం తెలియజేస్తూ వందలాది మంది జనంతో పాటు ఈరోజు నూతిమడుగు, కదరంపల్లి, కొట్టాల, బాలవెంకటాపురం మీదు గా దాదాపుగా 12 కిలోమీటర్లు నడిచి సంపూర్ణ మద్దతు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా బహుజన యువసేన రాష్ట్ర అధ్యక్షులు చంద్రచర్ల హరి మాట్లాడుతూ ఆర్డీటీ స్వచ్ఛంద సంస్థ పేదలపాలిట పెన్నిధి అని ఉమ్మడి అనంతపురం జిల్లాలో విద్య,వైద్యం, సాగునీరు,తాగునీరు,గృహ నిర్మాణం,చెక్ డ్యాములు నిర్మాణం,వ్యవసాయం తదితర అంశాలపై విశిష్ట సేవలు చేసిన ఫాదర్ ఫెర్రర్ స్థాపించిన ఆర్‌డిటి సంస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలో మాజీ ఎంపీ తలారి రంగయ్య చేపట్టిన'ఆర్డీటీ పరిరక్షణ పాదయాత్ర' బృహత్తర కార్యమని ఆయనకు బడుగు బలహీన వర్గాలు బీసీ ఎస్టీ మైనార్టీ లందరూ కూడా పార్టీలకతీతంగా కులాలకు అతీతంగా,మతాలకతీతంగా, మద్దతుగా నిలబడి సంస్థను కాపాడుకోవాలని ఆవశ్యకత ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు.గత ఐదున్నర దశాబ్ధాలుగా ఆర్డీటీ సంస్థ ఎన్నో సేవా కార్యక్రమాలను చేపడుతోందని, ఎంతో మంది పేదల జీవితాల్లో వెలుగులు నింపిందన్నారు. నిరుపేదలకు విద్య, వైద్యాన్ని అందించి సొంతింటి కలను సాకారం చేసిందని తెలిపారు. ఏడాది కాలంగా ఎఫ్‌సీఆర్ఏ రిజిస్ట్రేషన్ రెన్యూవల్ చేయకపోవడంతో ఆర్డీటీ అందిస్తున్న సేవలకు అంత రాయం కలు గుతోందన్నారు. తక్షణం ఆర్డీటీ సంస్థకు ఫారిన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ (ఎఫ్‌సీఆర్ఏ) రిజిస్ట్రేషన్‌ను రెన్యూవల్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ఆర్డీటీ సంస్థ మత సంస్థ కాదని, మానవత్వంతో సేవలు అందిస్తున్న విషయాన్ని గుర్తించాలని కోరారు. ఇటీవల ఆర్డీటీ సంస్థ ఏటా నిర్వహిస్తున్న ఆర్డీటీ సెట్‌ను నిలిపివేయడంతో ప్రతిభ ఉన్న పేద విద్యార్థుల ఉన్నత చదువులకు ఆటంకం కలిగిందన్నారు. ఎఫ్‌సీఆర్ఏ రిజిస్ట్రేషన్ రెన్యూవల్ కాకపోతే భవిష్యత్‌లో మరిన్ని సేవలు ఆగిపోతాయని, దీని వల్ల అంతిమంగా పేదలకే నష్టం వాటిల్లుతుందని చెప్పారు. ఆర్డీటీ మనుగడ ప్రశ్నార్థకంగా మారితే భవిష్యత్‌లో గ్రామగ్రామాన ఉద్యమం ప్రారంభం అవుతుందని అన్నారు. కార్యక్రమంలో నూతిమడుగు,కదరంపల్లి, కొట్టాల, బాలవెంకటాపురం గ్రామాల ప్రజలతోపాటు ఆర్డిటి సంస్థ లబ్ధిదారులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


# స్మార్ట్ మీటర్లు మాకొద్దు

### ఆత్మకూరులో నిరసన



**ఆత్మకూరు నవభూమి జూన్ 14 :**ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్మార్ట్ మీటర్ల వల్ల వినియోగదారులకు ఉపయోగం లేదని అందువల్ల తాము వ్యతిరేకిస్తున్నామని ఆత్మకూరు వాసులు తెలిపారు.ఆత్మకూరు పట్టణంలోని ఏకలవ్య నగర్ లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్మార్ట్ మీటర్ల ఏర్పాటును తీవ్రంగా వ్యతిరేకించారు. సిపిఎం పార్టీ పట్టణ అధ్యక్షులు డేవిడ్ రాజు ఆధ్వర్యంలో నిరసన తెలియ చేశారు. ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబించడం మంచిది కాదన్నారు. ఎన్నికలకు ముందు నాణ్యమైన విద్యుత్ ఇస్తామని కరెంటు చార్జీలు పెంచబోమని హామీ ఇచ్చిన కూటమి నాయకులు ఎన్నికల అనంతరం భారీగా కరెంటు చార్జీలు పెంచడం అన్యాయమన్నారు. ఇకపై ఇలాంటి విధానాలు మానుకోవాలి అన్నారు.

# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వద్ద మెగా రక్తదాన శిబిరం




**అనంతపురం జూన్ 14 నవభూమి :**అనంత పురం రక్తదాతల దినోత్సవం సందర్భంగా అఖిలభారత చిరంజీవి యువత అధ్యక్షులు రవణ స్వామి నాయుడు రాష్ట్ర చిరంజీవి యువత అధ్యక్షులు భవాని రవికుమార్ ఆదేశాల రామ్ చరణ్ ఫాన్స్ జిల్లా అధ్యక్షుడు ఇమామ్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఈ ఈరోజు అనంతపురంలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నందు మెగా రక్తదాన దినోత్సవం సందర్భంగా రక్తదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అనంతపురం ఆర్డీవో కేశవ నాయుడు రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కాపు భారతి ముఖ్య అతిథులుగా విచ్చేశారు.మెగా అభిమానులు ఈ కార్యక్రమంలో చిరంజీవి యువత యువత నాయకులు చంద్రమౌళి, రాష్ట్ర చిరంజీవి ఉపాధ్యక్షులు చలపతి ఉప్పరపల్లి శివారెడ్డి అక్కిరాజు సాగర్ రామ్ చరణ్ అభిమానులు వెంకీ,చరణ్ ,గారు శామీర్ , సురేశ్ , గోపాల్, నాగేంద్ర తిమ్మప్ప, జనసైనికులు పాల్గొని రక్తదానం చేయడంజరిగింది.

# చుండూరు పల్లి గ్రామ శాఖ కార్యదర్శిగా బొజ్జ ముత్యాలు



**బాపట్ల-నవభూమి :**భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బాపట్ల జిల్లా, బాపట్ల రూరల్ మండలం చుండూరు పల్లి గ్రామ శాఖ మహాసభలో మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ. మహాసభ చుండూరు పల్లి గ్రామ శాఖ కార్యదర్శిగా బొజ్జ ముత్యాలు సహాయ కార్యదర్శిగా పోట్లూరి ఏసోబులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వేటగిరి శ్రీనివాసులు, సిపిఐ మండల నాయకులు పోట్లూరి అంకమ్మరావు, బొజ్జ ముత్యాలు, ఏసుబాబు, సురేంద్ర, ఏసోబు తదితరులు పాల్గొన్నారు.

# యోగా చేయటం వల్ల 72 వేల నాడులు ఉత్తేజమవుతాయి



**మామిడికుదురు. జూన్15. నవభూమి :** యోగా చేయటం వల్ల మానవ శరీరంలో ఉండే డెబ్బది రెండువేల నాడులు యోగతో ఉత్తేజమవుతాయని కార్యదర్శి డి కృష్ణ జి తెలిపారు. మామిడి కుదురు మండలం మామిడికుదురు గ్రామపంచాయతీ ఆవరణలో శనివారం యోగ పై శిక్షణ కార్యక్రమం జరిగింది పలు శాఖలకు చెందిన ఉద్యోగులు అంగన్వాడీ కార్యకర్తలు పంచాయితీ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# రక్తదానంలో భాగస్వాములు కావాలి ఎమ్మెల్యే గిడ్డి

**మామిడికుదురు. జూన్15. నవభూమి:**రక్తదానంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని పిగన్నవరం జనసేన ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ పిలుపునిచ్చారు. ప్రపంచ రక్త దాన దినోత్సవం లో భాగంగా శనివారం మామిడికుదురు మండలం. పాసర్లపూడి లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు రక్తదానం ఆపదలో ఉన్న వారికి ఎంతో మందికి ప్రాణదాతలు చేస్తుందన్నారు పలువురు దాతలు రక్తదానం చేశారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ద్విచక్రవాహనల దొంగలు అరెస్ట్

### డీఎస్పీ రామాంజనేయులు



**బాపట్ల-నవభూమి :**చెడు వ్యసనాలకు బానిసల్కె దొంగతనాలకు పాల్పడుతన్న ముఠాను బాపట్ల పట్టణ పోలీసులు చెక్ పెట్టారు. పట్టణంలోని గుంటూరు ఫ్లైఓవర్ దగ్గర గల చిల్లరగొల్లపాలెం వద్ద అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ. 6.45 లక్షల విలువ గల ద్విచక్ర వాహనాలు ఒక బంగారపు చ్కెన్ స్వాధీనం చేసుకున్నారు. బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్‌లో డీఎస్పీ రామాజంనేయులు శనివారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ ముద్దాయిలు కూలి పనులు చేసుకుంటూ చెడు వ్యసనాలకు బానిసై విలాసవంతమైన జీవితం కోసం డబ్బులు సంపాదించాలనే ఆశతో బాపట్ల, వెదుళ్ళపల్లి , చీరాలలోని ఏరియా మొత్తం 6 బ్కెక్‌లను ,2 సవర్ల బంగారపు చ్కెను, 1 వాటర్ మోటార్‌ను దొంగిలించారన్నారు. పట్టణంలోని జగనన్న కాలనీకి చెందిన పాలతోటి సురేష్ ఫిర్యాదు చేయగా కేసు నమోదు అరెస్ట్ చేశామన్నారు. బాపట్ల పట్టణ సీఐ ఆర్. రాంబాబు అద్వర్యంలో ఎస్ఐ విజయ కుమార్ , ఎస్ఐ చంద్రావతి, స్టేషన్ సిబ్బంది ప్రభాకర్ రావు, మనోజ్ , శ్రీనివాసరావు, పోతురాజు, కృష్ణ కిషోర్‌లతో ముద్దాయిలను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. పట్టణ సీఐ రాంబాబు నేతృత్వంలో కేసులో చాకచక్యంగా అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన బాపట్ల టౌన్ ఎస్సై లు విజయ్ కుమార్, చంద్రావతి పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.



# వృద్ధురాలి తలపై ఇనుప రాడ్డుతో దాడి

**టెక్కలి-నవభూమి** :ఈనెల 9న రాత్రి కోటబొమ్మాళి మండలం పెద్దహరిశ్చంద్రాపురం గ్రామంలోని కాళింగ వీధిలో దుంపల దాలమ్మ(68) అనే వృద్ధురాలిని హత్య చేసిన నిందితుడు బల్లి రామును హరిశ్చంద్రాపురం బస్టాప్ వద్ద శుక్రవారం పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు అదనపు ఎస్పీ(క్రైమ్స్) శ్రీనివాసరావు తెలిపారు. ఈ మేరకు కోటబొమ్మాళి పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలను ఆయన వెల్లడించారు. ఏఎస్పీ కథనం మేరకు... వృద్ధురాలు దాలమ్మ ఒక్కరే ఇంట్లో ఉంటున్నారు. ఆ ఇంటికి సంబంధించిన మోటార్ మరమ్మతులకు గురికావడంతో బాగుచేయాలని అదేవీధిలో ఎదురుగా ఉన్న బల్లి రాము అనే యువకుడిని కోరింది. మోటారు బాగుచేయడానికి వెళ్తూ ఆమె మెడలోని విలువైన బంగారు ఆభరణాలను గమనించాడు. ఈనెల 9న రాత్రి 8 గంటల తరువాత దాలమ్మ ఇంట్లోకి రాము వెళ్లాడు. మోటారు బాగుచేస్తానని చెప్పాడు. ఆమె టీ పెడుతున్న సమయంలో వెనుక నుంచి ఇనుప రాడ్డుతో తలపై దాడి చేసి మెడలో ఉన్న రెండున్నర తులాల పుస్తెలతాడును దొంగిలించి పారిపోయాడు. దీంతో ఆమె మృతిచెందింది. మృతురాలు దాలమ్మ కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితుడు రామును అరెస్టు చేశామని ఏఎస్పీ తెలిపారు. ఆయన వద్ద నుంచి రెండున్నర తులాల పుస్తెలతాడు, హత్యకు ఉపయోగించిన ఇనుపరాడ్డును స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ సమావేశంలో సీఐ శ్రీనివాసరావు, ఎస్ఐ సత్యనారాయణలు పాల్గొన్నారు.

# రక్తదానం మరొకరికి ప్రాణదానం

## పిఎస్‌కే కాలేజ్ ఆఫ్ నర్సింగ్ కాలేజీ చైర్మన్ పేర్లి సునీల్



**బాపట్ల నవభూమి :** రక్తదానం మరొకరికి ప్రాణ దానమని పిఎస్ కే కాలేజ్ ఆఫ్ నర్సింగ్ కాలేజీ చైర్మన్ పేర్లి సునీల్ అన్నారు.ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా బాపట్ల పట్టణంలోని బాపట్ల ఏరియా ఆసుపత్రిలో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా బాపట్ల ఏరియా హాస్పిటల్ సిబ్బంది పేర్లి సునీల్ గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ విద్యార్థులు కలిసి బాపట్ల పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాల సామాజిక స్పృహ కలిగి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టరు రూప ప్రియాంక, నర్సింగ్ సూపరింటెండెంట్ కె వరలక్ష్మి సీనియర్ నర్సులు మంజిరి, వి. వరలక్ష్మి పిఎస్‌కే కాలేజ్ ఆఫ్ నర్సింగ్ ట్యూటర్ సుష్మ, నర్సింగ్ విద్యార్థినులు పాల్గొన్నారు.

# సర్పంచ్ పిల్లలకు తల్లికి వందన ఇవ్వాలి

## బాపట్ల మండలం సర్పంచుల సంఘం అధ్యక్షుడు బొల్లిమేరా అనిల్



**బాపట్ల-నవభూమి** :రాష్ట్రవ్యాప్తంగా 13,325 గ్రామపంచాయతీలలో సర్పంచులు ఉంటే వారి పిల్లలకు తల్లికి వందనం పథకం వర్తింప కాలేదు అన్నారు, రాష్ట్రవ్యాప్తంగా తల్లికి వందనం పథకం అనేక నిబంధనల పేరుతో అర్హులైన వారికి కూడా అందటం లేదు. అందులో భాగంగానే గ్రామీణ ప్రాంతాల్లో గ్రామ ప్రథమ పౌరులైన సర్పంచుల పిల్లలకు కూడా రావడం లేదు అన్నారు,ప్రభుత్వ ఉద్యోగులని రావటం దారుణమని అన్నారు, రాష్ట్రంలో ఉన్న సర్పంచుల్లో ఎక్కువ మంది ఎస్సీ ,ఎస్టీ ,బీసీ ,మైనార్టీ సర్పంచులు దారిద్ర రేఖకు దిగువన ఉన్నవారు, సర్పంచులకు గౌరవ వేతనం నెలకి 3000 ఇస్తూ ప్రభుత్వ ఉద్యోగులని చెప్పడం చాలా దారుణం, వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ,పంచాయతీరాజ్ శాఖ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , విద్యాశాఖ మంత్రి లోకేష్ స్పందించి తల్లికి వందనం రాష్ట్రంలో ఉన్న సర్పంచుల పిల్లలకు వర్తింప చేయాలని అన్నారు.తల్లికి వందనం పథకం రాష్ట్రంలో ఉన్న సర్పంచ్ల పిల్లలకు వర్తింప చేయాలని లేని పక్షంలో ఆందోళన చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# మినీ రిజర్వాయర్ నిర్మిస్తే సస్యశ్యామలమే..

**విజయనగరం-నవభూమి ::** జిల్లాలో మూడు మండలాల పరిధిలో ఉన్న రాళ్లగెడ్డ మినీ రిజర్వాయర్ నిర్మాణం కలగా మారింది. సుమారు పది వేల ఎకరాలకు సాగునీరందించే సామర్థ్యం ఉన్నా.. దానిని పట్టించుకునే వారే కరువయ్యారు. దీని నిర్మాణం కోసం తూర్పు ఏజెన్సీ ప్రాంత రైతులు కొన్నేళ్లుగా ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నారు. గతంలో ఎన్నోసార్లు అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి ఈ విషయం తీసుకెళ్లినా ఎటువంటి ప్రయోజనం లేకపోయింది. వైసీపీ సర్కారు కనీసం కాలువల నిర్వహణకు కూడా ని?ధులు మంజూరు చేయలేదు. సుమారు రూ.2కోట్లతో అప్పట్లో అధికారులు ప్రతిపాదనలు పంపినా వైసీపీ స్పందించలేదు. దీంతో గిరిజన రైతులంతా ప్రస్తుత కూటమి ప్రభుత్వంపైనే ఆశలు పెట్టుకున్నారు. ఇప్పటికే ఈ విషయాన్ని కురుపాం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి దృష్టికి తీసుకెళ్లారు.ఇదీ పరిస్థితి...రాళ్లగెడ్డ ఆవేదన.. జియ్యమ్మవలస, వీరఘట్టం, సీతంపేట మండలాల్లోని పది వేల ఎకరాలకు సాగునీరందించే రెండు ప్రధాన కాలువల సమూహం. ఇందులో నార్త్ ప్రధాన కాలువ పొడవు 5.5 కిలో మీటర్లు. దీని ద్వారా అర్నాడ, జియ్యమ్మవలస, దంగభద్ర, గడసింగుపురం పంచాయతీల్లోని 11 గ్రామాల పరిధిలోని 9,500 ఎకరాలకు సాగునీరందుతుంది. సౌత్ ప్రధాన కాలువ పొడవు 6 కిలో మీటర్లు. దీని ద్వారా వీరఘట్టం మండలం సంతనర్సిపురం పంచాయతీలో 500 ఎకరాలకు సాగునీరందుతుంది. సీతంపేట మండలంలో మానాపురం, తాడిపాయి గ్రామాల్లో మరో 200 ఎకరాలకు కూడా దాని ద్వారా సాగునీరందే వీలుంది. కానీ ప్రస్తుతం ఆ పరిస్థితి లేదు. సీతంపేట మండలం మానాపురం - తాడిపాయి గ్రామాల మధ్య ఉన్న రెండు కొండల మధ్య మినీ రిజర్వాయర్ నిర్మిస్తే మూడు మండలాల్లో 10 వేల ఎకరాలు సస్యశ్యామలమవుతాయి.పూడికలతో నిండిన కాలువలు సీతంపేట కొండలపై నుంచి వచ్చే నీరు ఈ రాళ్లగెడ్డ ద్వారా భూములకు నీరందుతంది. అయితే నిర్వహణ లేక కాలువలు ఇసుక, మట్టితో పేరుకుపోగా శివారు భూములకు నీరందడం లేదు. దశాబ్దాల కిందట నిర్మించిన డ్రాపులు, స్ట్రక్చర్లు, చెక్‌డ్యాములు, మదుములు, కల్వర్టులన్నీ శి?థిలమైపోయాయి. కనీసం 5 వేల ఎకరాలకైనా సాగునీరందని పరిస్థితి నెలకొంది. దీంతో రైతులు గ్రామాలను వదిలి వలస బాటపట్టారు. బోర్లు తీసుకునే ఆర్థిక స్థోమత లేక బతుకు జీవుడా అంటూ మరికొంతమంది రైతులు కాలం వెళ్లదీస్తున్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజం లేకపోయింది. దీనిపై స్పందించేవారే కరువయ్యారు. రాళ్లగెడ్డపై మినీ రిజర్వాయర్ నిర్మాణం విషయంలో పాలకొండ, కురుపాం నియోజకవర్గాల ఎమ్మెల్యేలు చొరవ చూపాలని రైతులు కోరుతున్నారు.



# పేదలపాలిట కల్పవృక్షం..ఆర్‌డిటిసంస్థ

◆ ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ చేసిన సేవలు మరువలేనివి ◆ మాజీ పార్లమెంట్ సభ్యులు తలారి రంగయ్య







**అనంతపురం జూన్ 14 నవభూమి** :పేదల పాలిట కల్ప వృక్షం ఆర్ డి టి సంస్థ అని ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ అనంతపురం జిల్లాకు చేసిన సేవలు మరువ లేనివని మాజీ పార్లమెంట్ సభ్యులు కళ్యాణ్ దుర్గం వైసీపీ సమన్వయకర్త తలారి రంగయ్య కొనియాడారు. అనంతపురం జిల్లా కళ్యాణ్ దుర్గం నియోజవర్గంలోని 11 రోజున తలారి రంగయ్య పాదయాత్ర సాగించారు. రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఐటీ విభాగం ప్రతినిధులు పాదయాత్రకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ తలారి రంగయ్య మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో కరువు కాటకాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న తరుణంలో ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ 1969 సంవత్సరంలో ఆర్డిటి సంస్థను అనంతపురం జిల్లాలో ఏర్పాటుచేసి మొదట కళ్యాణ్ దుర్గం నియోజకవర్గంలో వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి బెలుగుప్ప, కంబదూరు కళ్యాణ్ దుర్గం మండలాల్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. మొదట కళ్యాణ్ దుర్గం నియోజవర్గంలో గొంచి తండా నుంచి ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారన్నారు. అనంతరం అనంతపురం ఉమ్మడి జిల్లాలోని 63 మండలాలలో ఆర్డిటి సంస్థను విస్తరించడం జరిగిందన్నారు. అలాగే అనంతపురం జిల్లాలోనే కాకుండా ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలలో కూడా ఆర్డిటి సంస్థ మారుమూల గ్రామాలలో పేద ప్రజలకు కావలసిన విద్య, వైద్యం, గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగింది అన్నారు. ఆర్డిటి సంస్థ చేసిన సేవలను గుర్తించిన లబ్ధిదారులు, ప్రజలు అందరూ కలిసి కుందుర్పి గ్రామంలో ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ గుడిని నిర్మించి రోజు ఆయనకు నిత్య పూజలు చేస్తున్నారన్నారు. గత 56 సంవత్సరాల నుంచి ఆర్డిటి సంస్థ సేవలు అందిస్తున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వం విదేశీ నిధులు రాకుండా ఎఫ్ సి ఆర్ ఏను రెన్యువల్ కాకుండా చేయడంతో విదేశీ నిధులు ఆగిపోయాయన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకొని ఎఫ్ సి ఆర్ ఎ రెన్యువల్ చేయాలని లేకపోతే అనంతపురం జిల్లాలో లక్షల మంది లబ్ధిదారులు, పేద ప్రజలు రోడ్డున పడే పరిస్థితి ఉందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలువెంటనే స్పందించి ఎఫ్ సి ఆర్ ఏకు అనుమతి ఇవ్వాలని సేవలు విస్తృతంగా అందించడానికి కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని మాజీ ఎంపీ తలారి రంగయ్య డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నేతలు, ఎన్జీవో సంఘం నేతలు, ఆర్డిటి లబ్ధిదారులు, కళ్యాణ్ దుర్గం నియోజకవర్గంలోని ప్రజలు పాదయాత్రలో పాల్గొన్నారు.

# తల్లికి వందనం.. కుటుంబాల్లో ఆనందం

**పార్వతీపురం- నవభూమి :** రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీల్లో మరొక కీలక పథకం అమలుకు శ్రీకారం చుట్టింది. ‘తల్లికి వందనం’ పేరిట శుక్రవారం తల్లుల ఖాతాలకు నగదు జమ చేసింది. గత వైసీపీ ప్రభుత్వంలో ఇంటికి కేవలం ఒక విద్యార్థికి మాత్రమే అమ్మఒడి పథకం వర్తింపజేశారు. అయితే కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇంట్లో ఎంతమంది చదివితే అందరికీ పథకం వర్తింపజేశారు. పాఠశాలల పునఃప్రారంభం నాటికి నగదు జమ చేశారు. ఇద్దరే కాదు నలుగురు పిల్లలున్నా కూడా ఒక్కొక్కరికీ రూ.13 వేల చొప్పున అందించారు. దీంతో తల్లులు సంతోషంతో ఉబ్బితబ్బిబ్బయ్యారు. సీఎం చంద్రబాబు నాయుడు మేలు మరువలేమన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కాగా జిల్లాలో 1,08,951 మంది విద్యార్థులు ఈ పథకానికి అర్హులుగా గుర్తించారు. ఈ మేరకు 69,600 తల్లుల బ్యాంకు ఖాతాలకు నగదు జమలు ప్రారంభమయ్యాయి. జిల్లాలో నలుగురు పిల్లలున్న వారికి రూ.52 వేలు చొప్పున, ముగ్గురు సంతానం ఉన్నవారికి రూ.39 వేలు, ఇద్దరు పిల్లలున్న వారికి రూ.26 వేలు చొప్పున నగదు జమైంది. దీంతో తల్లుల ఆనందానికి అవధుల్లేకుండా పోయింది. వాస్తవంగా తల్లికి వందనం పథకం కింద ప్రతి ఒక్క విద్యార్థికి రూ.15 వేలు అందజేయాల్సి ఉండగా.. పాఠశాలలు, వాటిల్లో మరుగుదొడ్ల నిర్వహణకు రూ.2వేలు మినహాయించారు. మిగతా రూ.13 వేలను తల్లుల ఖాతాల్లో జమ చేస్తున్నారు.జాబితాలో పేరు లేకున్నా.. నో టెన్షన్ అర్హులైన ప్రతి విద్యార్థికి తల్లి వందనం పథకం వర్తింపజేయడానికి అధికారులు కార్యాచరణ చేస్తున్నారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో అర్హుల జాబితాలున్నప్పటికీ వాటిల్లో కొద్దిమంది పేర్లు లేవు. దీనికి గల కారణాలపై అధికారులు ఆరా తీస్తున్నారు. పథకానికి అర్హులై ఉండి, జాబితాలో పేర్లు లేని వారికి కూడా తల్లికి వందనం కింద నగదు అందించడానికి అధికారులు చర్యలు చేపడుతున్నారు. ఇటువంటి వారి వివరాలను తక్షణమే సేకరించి యుద్ధప్రాతిపదికన ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయించాలని ఎంఈవోలను డీఈవో రాజ్‌కుమార్ ఆదేశించారు. విద్యార్థి తండ్రి లేదా తల్లి ఆధార్ నెంబర్ లేకపోవడం వంటి సమస్యలను ఆయా పాఠశాలల హెచ్‌ఎంలతో మాట్లాడి అప్‌డేట్ చేసేందుకు ఎంఈవో చొరవ తీసుకోవాలని సూచించారు.నలుగురికీ ఇచ్చారు.. సాలూరు మండలం తోణాం పంచాయతీ కేంద్రంలో పూజారి లక్ష్మి, ఉదయ్



దంపతుల నలుగురు పిల్లలు సాలూరు పట్టణంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్నారు. ఉదయ్ ఆటో మెకానిక్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. లక్ష్మి గృహిణిగా ఉంది. కాగా వారి పిల్లల్లో మహిమ ప్రసన్న 9వ తరగతి, హనీ 7వ తరగతి , జేమీమా 4వ తరగతి , బ్లేసన్ 2 వ తరగతి చదువుతున్నారు. తల్లికి వందనం పథకం కింద ఒక్కొక్కరికి రూ. 13 వేల చొప్పున మొత్తంగా రూ. 52 వేలు బ్యాంకు ఖాతాలో జమైనట్లు ఆమె మొబైల్‌కు సందేశం వచ్చింది. దీంతో ఆమె ఆనందానికి అవధుల్లేవు. సీఎం చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి లోకేష్ చెప్పినట్టే అందరికి పిల్లలకు తల్లికి వందనం కింద డబ్బులు ఇచ్చారని తెలిపారు.చెప్పినట్టే ఇచ్చారు..పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం మండలం మొండెంఖల్ గ్రామానికి చెందిన కుమ్మరి శివన్నారాయణ, ఊర్మిళ దంపతులకు ముగ్గురు సంతానం. వారి పెద్ద కుమారుడు జశ్వంత్ బొబ్బిలిలో 8వ తరగతి, దీక్షిత మొండెంఖల్‌లో 5వ తరగతి, శేషగిరి అదే గ్రామంలో 3వ తరగతి చదువుతున్నారు. తల్లికి వందనం ప?థకంలో భాగంగా ఊర్మిళ ఖాతాలో శుక్రవారం రూ. 39 వేలు జమ అయ్యాయి. దీంతో ఊర్మిళ ఆనందం వ్యక్తం చేశారు. తమ పిల్లలను బాగా చదివించేందుకు ఈ డబ్బులు ఎంతగానో దోహదపడతాయని ఆమె తెలిపింది. ‘ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలుపుకుంది. చాలా ఆనందంగా ఉంది. సీఎం చంద్రబాబునాయుడు చెప్పిన విధంగానే ఇంట్లో ఎంతమంది చదువుకున్న పిల్లలుంటే అందరికీ పథకం వర్తింపజేశారు. ఆయన మేలు మరువలేం. ప్రభుత్వానికి కృతజ్ఞతలు.’ అని ఊర్మిళ తెలిపారు.

# అమరావతిలో మళ్లీ ఆందోళనలు..

**అమరావతి-నవభూమి :** రాజధాని అమరావతి ప్రాంత మహిళలపై తీవ్ర వ్యాఖ్యలు చేసిన జర్నలిస్ట్ కృష్ణంరాజు, వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలని అమరావతి ప్రాంత రైతులు డిమాండ్ చేశారు. అందుకోసం శనివారం రాజధాని అమరావతి ప్రాంతంలో రైతులు మరోసారి ఆందోళన బాట పట్టారు. ఆ క్రమంలో తుళ్లూరులో సాక్షి చానెల్ యాజమాని వైఎస్ జగన్, వైఎస్ భారతీలకు వ్యతిరేకంగా వారు పెద్ద పెట్టున నినాదాలు



చేశారు. వీరిద్దరు వెంటనే క్షమాపణలు చెప్పాలని వారు డిమాండ్ చేశారు. సాక్షి చానెల్‌ను వెంటనే మూసివేయాలంటూ ఈ సందర్భంగా వారు ప్లకార్డులు ప్రదర్శించారు.మరోవైపు మందడం గ్రామంలోని రైతులు, మహిళలు రహదారిపై బైఠాయించారు. దీంతో భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. ఈ ట్రాఫిక్‌ను క్లియర్ చేసేందుకు పోలీసులు రంగంలోకి దిగారు. రాజధాని ప్రాంత మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కృష్ణంరాజు, సజ్జల రామకృష్ణారెడ్డి క్షమాపణలు చెప్పే వరకూ ఈ ఆందోళనలు కొనసాగుతాయని వారు స్పష్టం చేశారు. ప్రభుత్వం ఈ ఇష్యూను సీరియస్‌గా తీసుకుని బాధ్యులను వెంటనే అరెస్టు చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.ఒక కేసులో బెయిల్‌పై ఉన్న సజ్జల రామకృష్ణారెడ్డి ఇలాంటి వ్యాఖ్యలు ఎలా చేస్తారని వారు ప్రశ్నించారు. న్యాయస్థానం ఆయన బెయిల్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ తరహా వ్యాఖ్యలు చేసిన వారిపై కఠినంగా వ్యవహరించాలని కూటమి సర్కార్‌కు ఆందోళనకారులు సూచించారు. లేకుంటే వీరు మరింత రెచ్చిపోతారని.. శాంతి భద్రతల సమస్యలను సృష్టిస్తారని పేర్కొన్నారు. ఇంకోవైపు ఈ రోజు శనివారం కావడంతో.. సచివాలయం, హైకోర్టులకు సెలవు కావడంతో ఈ ప్రాంతంలో కొంత మేర ట్రాఫిక్ తక్కువగా ఉండడంలో పోలీసులు కాస్తా ఊపిరి పీల్చుకున్నారు.గత వారం సాక్షి టీవీలో చర్చ కార్యక్రమంలో జర్నలిస్ట్ కృష్ణంరాజు పాల్గొని.. రాజధాని అమరావతి వేశ్యల రాజధాని అంటూ వ్యాఖ్యలు చేశారు. ఈ చర్చ కార్యక్రమానికి కొమ్మినేని శ్రీనివాసరావు యాంకర్‌గా వ్యవహరించారు. ఆయన సైతం కృష్ణంరాజు వ్యాఖ్యలను ఖండించే ప్రయత్నం చేయలేదు. అయితే కృష్ణంరాజు వ్యాఖ్యలపై రాజధాని అమరావతి ప్రాంత మహిళలు, రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ క్రమంలో వారు ఆందోళన చేపట్టి.. వీరిపై చర్యలు తీసుకోవాలంటూ తుళ్లూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా వీరిపై వివిధ పోలీస్ స్టేషన్లలో పలు ఫిర్యాదులు నమోదయ్యాయి. ఈ ఆందోళనలపై వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి స్పందిస్తూ.. కీలక వ్యాఖ్యలు చేశారు. సజ్జల వ్యాఖ్యలపై రాజధాని ప్రాంత రైతులు, మహిళలు మండిపడ్డారు.మరోవైపు కొమ్మినేని శ్రీనివాసరావును పోలీసులు అరెస్ట్ చేశారు. ఆయనకు కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. దీంతో ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సుప్రీంకోర్టు ఆయనకు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. ఇక జర్నలిస్ట్ కృష్ణంరాజును సైతం పోలీసులు అరెస్ట్ చేశారు. ఇక సజ్జల రామకృష్ణారెడ్డిపై సైతం కఠిన చర్యలు తీసుకోవాలని రాజధాని రైతులు, మహిళలు డిమాండ్ చేస్తున్నారు.

# వంద పడకల ఆసుపత్రిని అందుబాటులోకి తీసుకురండి



**సాలూరు-నవభూమి :** సాలూరు పట్టణం లో వంద పడకల ఆసుపత్రిలో వైద్య సేవలు అందించే దుకు ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని ఉత్తరాంధ్ర అధ్యయన వేదిక ప్రతినిధి బృందం డిమాండ్ చేసింది. శనివారం ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక కన్వీనర్ ఎ.అజయ్ శర్మ, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎం.శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షు రాలు కె.విజయగౌరి, నాయకుడు కె.వెంకటరావు, ఎస్ఎఫ్ ఐ ఉపాధ్యక్షుడు రవికుమార్ బృందం నిర్మాణంలో ఉన్న వందపడకల ఆసుపత్రిని, ప్రస్తుతం ఆసుపత్రిల్లో అందు తున్న వైద్యాన్ని పరిశీలించారు. నర్సింగ్ విద్యార్థులు చేస్తు న్న రెగ్యులర్ చెకప్‌లు, టెస్టులు, పేషెంట్లతో కూడిన వార్డులు, స్కానర్ మిషన్లు, గదులను పరిశీలించారు. కాం ట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ పారిశుధ్య ఉద్యోగుల సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఆర్‌ఎంవో ద్వారా హాస్టల్ సిబ్బంది వివరాలను తెలుసుకున్నారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ నిర్మాణంలో ఉన్న వంద పడకల ఆసుపత్రి భవన నిర్మాణాన్ని పూర్తిచేసేలా అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. వంద పడకల ఆసుపత్రి అందుబాటులోకి వస్తే రోగులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. సంఘాల నాయకులు శ్రీనివాసరావు, ఈశ్వరరావు, ఎన్‌వై.నాయుడు పాల్గొన్నారు.వైద్యాధికారులను నియమించాలి.ఆసుపత్రులలో వైద్యాధికారులను, వైద్య సిబ్బందిని నియమించి, మౌలిక వసతులు కల్పించాలని ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక కన్వీనర్ అజయ్‌శర్మ కోరారు. కురుపాం సీహెచ్‌సీని ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక బృందం శుక్రవారం సందర్శించింది. ఈసందర్భంగా ఆసుపత్రి వార్డులో రోగులను పరామర్శించి, వైద్య సేవలు, మౌలిక వసతులపై అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో ల్యాబ్, ఎక్స్‌రే, మరుగుదొడ్లు పరిశీలించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.శోభారాణితో మాట్లాడి వైద్య సిబ్బంది, మౌలిక వసతులపై అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ 50 పడకల ఆసుపత్రి భవనం నిర్మాణం పూర్తయ్యేలా ప్రభుత్వ చర్యలు చేపట్టాలని కోరారు. వైద్యులు, వైద్య సిబ్బందిని పూర్తి స్థాయిలో నియమించాలన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ఉపాధ్యక్షురాలు కె.విజయగౌరి, ఆర్గనైజర్ సెక్రటరీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# సెంటు భూమి ఉన్నా ‘అన్నదాత సుఖీభవ’ అందిస్తాం

**సరుబుజ్జిలి-నవభూమి :** కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అన్న దాత సుఖీభవ పథకాన్ని సెంటు భూమి ఉన్న ప్రతి రైతుకు అందిస్తామని రాష్ట్ర పీయూసీ చైర్మన్ ఎమ్మెల్యే కూన రవికుమార్ తెలిపారు. శుక్రవారం రొట్టవలస గ్రామ సచివాలయ పరిధిలో రైతులకు రాయితీపై విత్తనాలు పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వం తప్పుడు గ ణాంకాలతో సంక్షేమ పథకాలు అందించేదని, దానికి భిన్నంగా నేటికీ కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి చంద్రబాబు రెట్టింపు సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తున్నారన్నారు. సంక్షేమం, అభివృద్ధి అసంపూర్తి ప్రాజెక్టులు పూర్తి చేయడంపై చంద్రబాబుతో పాటు డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, విద్యాశాఖామంత్రి నారా లోకేష్ దృష్టిసారించారన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎల్.మధుసూదనరావు, ఎంపీడీవో పావని, వ్యవసాయాధి కారి బి.పద్మనాభం, డీసీసీబీ చైర్మన్ శివ్వాల సూర్యనారాయణ, టీడీపీ నాయకులు తాడేల వెంకటరమణ, తాడేల రాజారావు, కిల్లి సిద్దార్థ, తర్లాడ సురేంద్ర, నందివాడ గోవిందరావు, అంబళ్ల రాంబాబు, నూక ప్రభాకర్ పాల్గొన్నారు. ఇదిలావుంటే డీసీసీబీ చైర్మన్‌గా ఇటీవల బాధ్యతు చేపట్టిన శివ్వాల సూర్యనారాయణను రొట్టవలస గ్రామా నికి చెందిన టీడీపీ నాయకులు తాడేల వెంకటరమణ, తాడేల రాజారావు, తాడేల గోవిందరావు, బెవర రాజారావు, గ్రామస్థులు గజమాలతో సత్కరించారు.వైసీపీ కనుమరుగు ఖాయం: రవికుమార్ రాష్ట్ర ప్రభుత్వం చేస్తు న్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఓర్వలేకుంటున్న వైసీపీ నేతలకు ప్రజల నుంచి చీత్కారాలు తప్పవని, తద్వారా ఆ పార్టీ రాష్ట్రంలో కనుమరుగు అవ్వడం ఖాయమని పీయూసీ చైర్మన్, ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయం వద్ద ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రాన్ని పూర్తిస్థాయి పీకల్లోతు అప్పుల్లో ముంచి ప్రజలకు అరకొర సంక్షేమ పథకాలు అందించి వైసీపీ అవినీతి నేరస్థులు ప్రజాధనాన్ని దోపిడీ చేశారని విమర్శించారు. ఎంతో ముందుచూపుతో పరిపాలన చేస్తున్న విజన్ ఉన్న నేత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని, ఆ స్థాయిని మరిచి వైసీపీ సైకోలు విమర్శించడం సిగ్గుచేటన్నారు. ఇటీవల మాజీ మంత్రి బొత్స కూటమి ప్రభుత్వం అందిస్తున్న తల్లికివంద నం పథకంపై అసత్య ఆరోపణలు చేయడం బాధాకరం అన్నారు.

# చంద్రబాబు పాలన ఆదర్శం

**రణస్థలం-నవభూమి :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుది ఆదర్శ పాలనని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. ఇచ్చిన హామి నిలబెట్టుకొని ఎంతమంది పిల్లలు చదివితే అంతమందికి తల్లికి వందనం పథకం వర్తించేలా ముఖ్యమంత్రి చర్యలు చేపట్టారన్నారు. శుక్రవారం సాయంత్రం ముఖ్య మంత్రి చంద్రబాబు చిత్ర పటానికి లబ్ధిదారులతో పాలభిషేకం చేశారు. సూపర్ సిక్స్ అమలు చేసిన ఘనత చంద్రబాబునాయుడిదే అన్నారు. అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటన బాధాకరమని, ఈ తరుణంలో వైసీపీ నేతల తీరు రాక్షసులను తలపిస్తోందని విమర్శించారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు పథకం వర్తిస్తుందన్నారు. కార్యక్రమంలో కూటమి నేతలు లంక శ్యామలరావు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

